

## ఆదిలాబాద్ జిల్లాలో

# పెద్దపులి సంచారం

అదిలాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : కొన్ని రోజులుగా ప్రశాంతంగా ఉన్న ఆదిలాబాద్ జిల్లాలో పెద్దపులి సంచారం మరోసారి కలకలం రేపుతోంది. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని తాంసి, గొల్లఘాట్ శివారులో పులి సంచరిస్తోంది.

2వ పేజీలో...

- హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్
- ముందుకొచ్చిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ
- రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ
- సిఎం రేవంత్, శ్రీధర్‌బాబుల సమక్షంలో ఒప్పందం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది. హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్‌ను అమెరికాకు చెందిన టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. రూ.15,000 కోట్లతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ఎంవోయూ కుదర్చుకుంది. 300 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు కానుంది. దావోస్ ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో రాష్ట్ర ప్రభుత్వంతో టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ సంస్థ అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహుజాతో సీఎం రేవంత్ రెడ్డి , ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఉన్నతాధికారులు ఈ ఒప్పందం చేసుకున్నారు. టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం హైదరాబాద్ స్థాయిని మరింత పెంచుతుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం పట్ల టిల్‌మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ అధ్యక్షుడు సచిత్ అహుజా సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకుందని సచిత్ అన్నారు. అలాగే.. హైదరాబాద్‌లో 5000 కోట్ల పెట్టుబడులకు అమెరికా సంస్థ ఉర్సా క్లస్టర్స్ ముందుకొచ్చింది. ఉర్సా క్లస్టర్స్ రాష్ట్రంలో అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను ఉర్సా క్లస్టర్ స్థాపించనుంది.



2వ పేజీలో...

## తెలంగాణకు పెట్టుబడుల

# వెల్లువ



- ఒకే రోజు మూడు కంపెనీల ద్వారా
- రాష్ట్రానికి రూ. రూ.56,300 కోట్ల పెట్టుబడులు
- కంపెనీల ఏర్పాటుతో దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు

# బ్రేక్ రికార్డులన్నీ

హైదరాబాద్,యదార్థవాది ప్రతినిధి, జనవరి23 : గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం దావోస్ వరల్డ్ ఎకన మిక్ ఫోరమ్ వేదికపై తెలంగాణ మరో కొత్త రికార్డు నమోదు చేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఒకే రోజు భారీ పెట్టుబడులను సమీక రించింది. ముఖ్యంగా 3 కంపెనీల ద్వారా రాష్ట్రా నికి రూ.56,300 కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదిరాయి. వీటి ద్వారా రాష్ట్ర యువతకు దాదాపు 10,800 ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సంస్థ 'సన్ పెట్రో కెమికల్స్' రాష్ట్రంలో రూ.45,500 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజీ, జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై (ఎంవోయూ) సంతకం చేసింది. నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో మూడు చోట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పనుంది.

2వ పేజీలో...



2వ పేజీలో...

# హామీల అమలులో వెనక్కి తగ్గేది లేదు

- 26 నుంచి నాలుగు పథకాలు అమలు చేసి తీరుతాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

## రాజకీయ విమర్శలు బంద్



2వ పేజీలో...

### -అభివృద్ధి గురించే మాట్లాడుతానన్న బండి

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : ఇప్పటినుంచి కరీంనగర్‌లో రాజకీయ విమర్శలు చేయనని అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన నిర్ణయం ప్రకటించారు. రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయని, కానీ చేసిన అభివృద్ధి, మంచి పనులే శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. జెండా, ఎజెండాలను పక్కనపెట్టి అభివృద్ధి ధ్యేయంగా అన్ని పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో రామ్‌గోపాల్ వర్మకు జైలు



ముంబై, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు చెక్ బౌన్స్ కేసులో ముంబై కోర్టు గురువారం నాడు మూడు నెలల జైలు శిక్ష విధించింది.

2వ పేజీలో...

# ట్రంప్ ఆర్డర్‌తో గందరగోళం

- పిబ్రవరి 20కి ముందే పిల్లను కనాలన్న ఆత్రుత
- సిజేరియన్ల కోసం ఆస్పత్రులకు గర్భిణుల క్యూ

వాషింగ్టన్, జనవరి 23 : రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌తో విదేశీయులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా అధ్యక్ష పగ్గాలను చేపట్టిన మొదటిరోజే వందకుపైగా కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేశాడు. వీటిలో ముఖ్యమైనది.. జన్మతః పౌరసత్వం రద్దు కూడా ఉంది. ఈ క్రమంలో గర్భిణులు ఇప్పుడు ఫిబ్రవరి 20కి ముందే సిజేరియన్ ద్వారా పిల్లలను కనాలని చూస్తున్నారు. అమెరికాకు వలస వెళ్లిన వారు ఆ గడ్డపై పిల్లలకు జన్మనిస్తే.. ఆ చిన్నారులకు అక్కడి పౌరసత్వం లభించేది. ఆ చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. ఈ నెల 20తేదీన ప్రమాణస్వీకారం చేసిన ట్రంప్.. అదే రోజు వలసదారుల సిటిజెన్‌షిప్ రద్దు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. సంతకం చేసిన 30 రోజుల్లో ఇది అమల్లోకి వస్తుంది. అందుకు గడువు.. వచ్చే నెల ఫిబ్రవరి 20. అంటే ఫిబ్రవరి 19 వరకు యుఎస్‌లో జన్మించిన పిల్లలు మాత్రమే అమెరికన్ పౌరులుగా ఉంటారు. ఆ గడువు దాటితే ట్రంప్ ఆదేశాల ప్రకారం విదేశీయులు అమెరికా గడ్డపై పిల్లలకు జన్మనిచ్చినా అక్కడి పౌరసత్వం రాదు. ఈ క్రమంలో ఎనిమిది.. తొమ్మిది నెలల్లో ఉన్న గర్భిణీలు తమకు సిజేరియన్ చేయండి బాబోయ్ అంటూ అక్కడి ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. అలా ఆసుపత్రులకు వస్తున్న వారిలో భారతీయ జంటలే ఎక్కువున్నట్లు అక్కడి వైద్యులు చెప్తున్నారు. కొన్ని జంటలైతే ఏడో నెలలోనూ తమకు సిజేరియన్ చేయమని హాస్పిటళ్లకు వెళ్తున్నారట. ఏడో నెలలో సిజేరియన్ బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని చెప్తున్నప్పటికీ, కొన్ని జంటలు తమను కన్విన్స్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని న్యూజెర్సీకి చెందిన ఓ డాక్టర్ మీడియాకు తెలిపారు.



# ట్రంపరితనంతో.. లాభమెంత... నష్టమెంత.?

2వ పేజీలో...

ఢిల్లీ,: ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కొందరికి నచ్చకపోవచ్చు...కానీ అమెరికన్లకు మాత్రం నచ్చి తీరుతుంది. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం బాగా ప్రాచుర్యం పొందింది. ఏ పాలకుడైనా తమ దేశ ప్రయోజనా లను మాత్రమే చూస్తారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటారు. ట్రంప్ కూడా ఇప్పుడు అదేవిధమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. కాకపోతే అమెరికాపై చాలామంది ఆధారపడి బతుకుతున్నందున వారికి ఇవి నచ్చకపోవచ్చు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పిల్లలను కని, వారిని అమెరికా పౌరులు చేస్తామంటే ఎవ్వరికైనా మండుతుంది. ట్రంప్‌కు అక్కడే మండింది. అందుకే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేశారు. ఉద్యోగాలు కూడా స్థానికులకే ఇవ్వాలన్నది ఆయన మొదటినుంచి పట్టుబడుతున్న వ్యవహారమే. హెచ్-1 వీసాల విషయంలోనూ ముఖ్యంగా భారతీయుల్లో ఆందోళన నెలకొంది. మాకు దక్కాల్సిన ఉద్యోగాలను ఎగరేసుకుని పోతున్నారని అమెరికన్లు ఎప్పటి నుంచే గగ్గోలు పెడుతున్నారు. ఇవన్నీ కూడా ట్రంపం ఎన్నికల ప్రచారంలో బాగా ప్రాచుర్యం పొందినవే. అమెరికాకు అనుగుణం గా ట్రంప నిర్ణయాలు తీసుకుంటున్నారు. వీటిని తప్పపట్టాల్సిన అవసరం లేదు.

ఎందుకంటే ఇవి మనకు అనుకూలంగా లేవు కనక మనం బధపడుతున్నారు. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం మేరకు నిర్ణయాలు ఉంటాయని తెలియచేస్తున్నారు. అలా అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసీ చేయగానే ట్రంప్ తను గతంలో ప్రకటించిన మేరకు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. అందులో ఒకటి- పారిస్ ఒప్పందం నుంచి మళ్లీ బయటకు రావడం. పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడతానంటూ తొలిరోజు ప్రసంగంలో దేశ ప్రజలకు హామీ ఇచ్చిన ట్రంప్.. భూతాపానికి ముకుతాడు వేసేందుకు 190కి పైగా దేశాలు ఒక్కతాటిపైకి వచ్చి కుదుర్చుకున్న ఒడంబడికనుంచి వైదొలగడంమిగతా ప్రపంచ దేశాలకు నచ్చలేదు. అందుకే అమెరికాకు తొలిసారి అధ్యక్షుడయ్యాక ట్రంప్ ఈ ఒప్పందంనుంచి వైదొలగడంతో ప్రపంచ దేశాలన్నీ ఆందోళన వెలిబుచ్చాయి. దూకుడుతనానికీ, దుందుడుకు స్వభావానికి డొనాల్డ్ ట్రంప్ పెట్టింది పేరు. అలా ఉండటమే తనకు రెండోసారి అధ్యక్ష పదవిని కట్టబెట్టిందని ఆయన ప్రగాఢంగా విశ్వసిస్తారు. కీలకమైన పారిస్ ఒప్పందం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకున్న బైడెన్, తాను

మేధ విస్తరిస్తే మనవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, బైడెన్ ప్రభుత్వం దీని విస్తరణపై విధించిన ఆంక్షలను తాజాగా ట్రంప్ తొలగించారు. కీలకమైన అంశాలపై లోతైన అధ్యయనం, విస్తృతమైన చర్చలు.. ఏవీ లేకుండా వచ్చీరాగానే కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేయడం ఆయన తొందరపాటుకు నిదర్శనమనే చెప్పాలి. పదవిలోకి రాకముందే హమాస్- ఇజ్రాయెల్ యుద్ధానికి ముగింపు పలికారనే ఘనతను ట్రంప్ దక్కించుకున్నారు. ఆయన హెచ్చరికలవల్లే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ దిగి వచ్చారని విశ్వసించేవారు ఎంతోమంది ఉన్నారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధానికి కూడా ట్రంప్ చరమాంకం పలుకుతారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు యుద్ధ విరమణకు కృషి చేస్తూ, మరోవైపు గ్రీన్‌లాండ్‌నూ, పనామా కాలువనూ స్వాధీనం చేసుకుంటామంటూ తొలిరోజే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన ట్రంప్ మనస్తత్వాన్ని ఎలా అర్థం చేసుకోవాలి అనేది ఇక్కడ ప్రశ్న. తొలిసారి మాదిరిగానే ఈసారి కూడా ట్రంప్ ప్రసంగం దూకుడుగా, తన మద్దతుదారులు, దేశప్రజలలో ఉ

లేనంతగా బలోపేతమైందనేది జగద్విదితం. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడన్న నానుడిని నిజం చేస్తూ ఇరు దేశాలకూ పక్కలో బల్లెంలా మారిన చైనా.. ఈ రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు బలపడటానికి కారణమైంది. అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందని అంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్, భారత్ ఉత్పత్తులపైనా అదే విధంగా సుంకాలు విధించే అవకాశం ఉండవచ్చు. అంతమాత్రానికే, ఇరు దేశాల మధ్య సంబంధాలు బలహీన పడతాయని భావించరాదు. ట్రంప్ విదేశాంగ విధానంలో కొంత గందరగోళం ఉంటుందన్నది విస్పష్టం. అమెరికాకు ప్రత్యామ్నాయ ఆర్థిక శక్తిగా ఎదిగుతున్న చైనా మెడలు వంచడం అనుకున్నంత సులభమేమీ కాదు. ఏదేమైనా ఎవరి విధానాలు వారివి. వారికి అనుగుణంగానే ఇతర దేశాలు నడుచుకోవాలి. అవి మనకు ఉపయోగమా కాదా అన్నది ముఖ్యం కాదు. అక్కడి చట్టాలు, పరిస్థితులకు అనుగుణంగా మనం నడుచుకోగలమా లేదా అన్నదే ముఖ్యం.

బాసులకి డబ్బుల సంచులు పంపడానికి ఇవేమీ అవసరం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈసందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ ఉద్యోగులు ఎంతో కష్టపడి వారి జీవనోపాధిని పొందుతున్నారు. ఐటీ, ఐటీ అనుబంధ సంస్థల్లో ఉన్న అక్కా చెల్లెళ్లకు, అన్నా తమ్ముళ్లకు సలాం. మీ మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక. మీరు లేకుంటే ప్రగతి రథచక్రాలు ఆగిపోతాయి. మీ విద్యార్హతలు, నిబద్ధతకు కొందరు యాక్సిడెంటల్ రాజకీయ నాయకులు సరితూగరు. అలాంటి వాళ్లు ప్రవేశపెట్టే అనాలోచిత విధానాలకు మనం భారీ మూల్యం చెల్లించుకుంటున్నాం. నా విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఐటీలో నా నేపథ్యం, ముఖ్యంగా ఐటీ రంగంలో ఉన్న ఉద్యోగులు నాకు ఎప్పటికీ గర్వకారణం అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. కాగా దావోస్ పర్యటనలో ఉన్న తెలంగాణ సీఎం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ. తాను పొలిటీషియన్‌ను కాబట్టి పాలసీ మేకర్‌లాగా ఉంటానని, కేటీఆర్ ఐటీ ఉద్యోగం చేశారు

# కరీంనగర్ నుంచి రాజకీయ విమర్శలు బంద్



మొదటిపేజీ తరువాయి...

జెండా, ఎజెండాలను పక్కనపెట్టి అభివృద్ధి ధ్యేయంగా అన్ని పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుతో కలిసి 14 వ డివిజన్ లో పలు పనులను, పద్మానగర్ లోని 16వ డివిజన్ లో నూతనంగా నిర్మించిన 'ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్' ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్‌కు ధీటుగా కరీంనగర్ ను?అభివృద్ధి చేస్తామన్నారు. ' స్మార్ట్ సిటీ నిధులు అనేక కారణాలవల్ల పూర్తిగా వినియోగం లోకి రాలేదు. ఇప్పుడిప్పుడే అవన్నీ ఖర్చు చేసి అభివృద్ధి చేసుకుంటున్నం. కేంద్రం నుండి తప్పకుండా నిధులు తీసుకొస్త . రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధుల కోసం కొట్లాడి సాధించుకుంటాం.' అని బండి సంజయ్? అన్నారు.

# ఒకే రూట్లో ఛార్జీల్లో వ్యత్యాసం

## ఉబర్, ఓలా సంస్థలకు నోటీసులు జారీ




న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : ఉబర్, ఓలా వంటి యాప్‌లు ఒకే దూరానికి ఆండ్రాయిడ్‌లో ఒక ఛార్జీని, ఆపిల్ ప్లాట్‌ఫామ్‌లో వేరే ఛార్జీని వసూలు చేస్తుండటంపై ఇటీవల పెద్ద ఎత్తున చర్చ నడిచిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం తాజాగా స్పందించింది. ఈమేరకు పూర్తి వివరణ ఇవ్వాలని కేంద్ర వినియోగదారుల మంత్రిత్వశాఖ ఉబర్, ఓలా సంస్థలకు నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ సీసీపీఏ విచారణ చేపట్టింది. ఈ క్రమంలో తాజాగా చర్యలకు ఉపక్రమించింది. ఛార్జీల వసూలు, అందుకు అనుసరిస్తున్న పద్ధతుల గురించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో కోరింది. వివక్షతకు సంబంధించి ఆందోళనల్ని పరిష్కరించాలని స్పష్టం చేసింది. ఆండ్రాయిడ్ ఫోన్ నుంచి క్యాబ్ బుక్ చేసిన వారితో పోలిస్తే ఐఫోన్ నుంచి బుక్ చేసిన వారికి ఎక్కువ ఛార్జీ పడుతుందా ? ఐఫోన్ వినియోగదారులను ధనికులుగా చూస్తూ కంపెనీలు కంపెనీలు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నాయా? చాలా కాలంగా వినియోగదారుల్లో ఈ అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఇటీవలే ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి ఈ ధరల్ని వేర్వేరు మొబైళ్లలో పోలుస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. అంతేకాదు ఇటీవల టైమ్స్ ఆఫ్ ఇండియా చేపట్టిన పరిశీలన లోనూ ఈ విషయం వెల్లడైంది. చెన్నై లోని మూడు రూట్లలో ఈ సంస్థ ప్రతినిధులు ఆండ్రాయిడ్, ఐఫోన్‌ల నుంచి ఒకే సమయంలో క్యాబ్‌లు బుక్ చేశారు. మూడు రూట్ల లోనూ ఆండ్రాయిడ్ నుంచి బుక్ చేసిన వారి కంటే ఐఫోన్ నుంచి బుక్ చేసిన వారికి ఎక్కువ ఛార్జీ పడింది. మదిపక్కం నుంచి వెలచెరి పియోనిక్స్ మాల్‌కు ఆండ్రాయిడ్ నుంచి క్యాబ్ బుక్ చేస్తే రూ.195 పడగా, ఐఫోన్ నుంచి బుక్ చేసిన వ్యక్తికి రూ.260 పడింది. టీనగర్ నుంచి ఎగ్మోర్‌కు ఆండ్రాయిడ్ యూజర్‌కు రూ.180 పడగా, ఐఫోన్ యూజర్‌కు రూ.344 పడింది. అవది నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు ఆండ్రాయిడ్‌లో రూ. 961 పడగా, ఐఫోన్‌లో రూ. 1010 పడింది. ఈ వ్యవహారంపై స్పందించిన కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

# ఆదిలాబాద్ జిల్లాలో పెద్దపులి సంచారం

మొదటిపేజీ తరువాయి...

పెన్ గంగానది ఒడ్డున ఉన్న మహారాష్ట్ర లోని తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి వచ్చిన పెద్దపులి గొల్లఘాట్, తాంసి (కె), ప్రాంతాల్లో తిరుగుతోంది. తాంసి (కె) గ్రామ సమీపంలోనీ పిప్పల్ కోటి రిజర్వాయర్ పని ప్రదేశంలో రాత్రి సమయంలో లారీ డ్రైవర్లకు పెద్దపులి కనిపించింది. దీంతో గమనించిన డ్రైవర్లు పెద్దపులి వీడియోను రికార్డ్ చేశారు. ఆపై వారి నుండి ఆ విడియో వైరల్ అవుతూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పులి సంచారం గురించి సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు తాంసి, ఆర్లి (టీ) సెక్షన్ అధికారి మోపత్ రావ్, బీట్ ఆఫీసర్లు సాయి, శ్రీనివాస్, రామేశ్వర్, అనిమల్ ట్రాకర్ లు సోనేరావు, కృష్ణలు మంగళవారం నాడు పులి సంచరించిన ప్రాంతంలో పులి పాద ముద్రలను గాలించగా.. ఎలాంటి పాదముద్రలు తమకు లభ్యం కాలేదని తెలిపారు. ఇద్దర్ సెక్షన్ల అధికారులు, రెండు టీంలు గా బేస్ క్యాంపు ఏర్పాటు చేసి పులి జాడ కోసం తిరుగుతున్నారు. పులి సంచరించే ప్రాంతాల్లో 8 ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పులి సంచారం నేపథ్యంలో ఆ ప్రాంత వాసులు జగ్రత్తగా ఉండాలని స్థానికును అప్రమత్తం చేశారు. ఎవరికైనా పులి కనిపించినా, పులి గురించి ఏమైనా సమాచారం తెలిపిన అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## చెక్ బౌన్స్ కేసులో రామ్‌గోపాల్ వర్మకు జైలు

మొదటిపేజీ తరువాయి...

ముంబై, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు చెక్ బౌన్స్ కేసులో ముంబై కోర్టు గురువారం నాడు మూడు నెలల జైలు శిక్ష విధించింది. ఫిర్యాదీ దారుకు రూ. 3.72 లక్షలు నష్టపరిహారంగా చెల్లించాలని కూడా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రామ్ గోపాల్ వర్మ ఎక్స్ వేదికగా స్పందించారు. అంధేరీ కోర్టు శిక్ష విధించిన విషయం పై వివరణ ఇచ్చారు. అతడు తన మాజీ ఉద్యోగి అని ఇది 7 ఏళ్లక్రితం కేసు అని తెలిపారు. అప్పట్లో 2.38 లక్షల రూపాయల చెక్కు బౌన్స్ అయిందని తెలిపారు. దీనిపై తన తరుపున న్యాయవాదులు కోర్టుకు హాజరవుతున్నారని అన్నారు.అందువల్ల తాను ఇక ఏమీ చెప్పలేరని తెలిపారు. కోర్టు ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉంది.

# పాత రికార్డులన్నీ బ్రేక్

మొదటిపేజీ తరువాయి...

ఈ ప్రాజెక్టుల మొత్తం ఇంధన సామర్థ్యం 3,400 మెగావాట్లు. వీటికి 5,440 మెగావాట్ల సామర్థ్యముండే సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అనుసంధానం చేస్తుంది. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే దాదాపు 7000 ఉద్యోగాలు లభిస్తాయి. ఇప్పటివరకు దావోస్ వేదికపై తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే. సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ ఒప్పందంపై కీలక చర్చలు జరిపారు. పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్రెడ్డి, ఇన్వెస్టిమెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. సీఎం సమక్షంలో ఎంవోయూపై సంతకాలు చేశారు. సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించే తెలంగాణ లక్ష్య సాధనలో ఈ ఒప్పందం మైలురాయిగా నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భారీ పెట్టుబడులకు ముందుకు వచ్చిన సన్ పెట్రో కెమికల్స్ ప్రతినిధులను అభినందించారు. ఈ ఒక్క ఒప్పందంతో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గత ఏడాది దావోస్లో సాధించిన రూ.40 వేల కోట్ల పెట్టుబడుల రికార్డును సమం చేసిందని అన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాల దృష్ట్యా క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. హరిత ఇంధన ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. సన్ పెట్రో కెమికల్స్ భాగస్వామ్యంతో భవిష్యత్తులో డిమాండ్‌కు అనుగుణంగా ఇంధన వనరులు సమకూరుతాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలతో పాటు నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మరోవైపు, తెలంగాణలో మరో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ అందుబాటులోకి రానుంది. రూ.10 వేల కోట్లతో దీనిని నెలకొల్పేందుకు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ దావోస్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. ఈ కంపెనీ 400 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ నెలకొల్పుతుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 3,600 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అటు, రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ స్థాపించనున్నట్లు జేఎస్?డబ్ల్యూ సంస్థ ప్రకటించింది. అమెరికాకు చెందిన డిఫెన్స్ టెక్నాలజీ సంస్థ అనుబంధంతో ఈ యూనిట్ నెలకొల్పనుంది. దాదాపు రూ.800 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీనికి సంబంధించి దావోస్? వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో జేఎస్‌డబ్ల్యు డిఫెన్స్ అనుబంధ సంస్థ అయిన జేఎస్‌డబ్ల్యు యూఏవీ లిమిటెడ్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో దాదాపు 200 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. ఐటీ, ఫార్మాతో పాటు అన్ని రంగాల పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయని, ఈ ఒప్పందంతో రక్షణ రంగంలో కీలక ఆవిష్కరణలతో పాటు డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఒప్పందం రక్షణ రంగంలో సరికొత్త ట్రెండ్ సృష్టిస్తుందని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.

# హామీల అమలులో వెనక్కి తగ్గేది లేదు

మొదటిపేజీ తరువాయి...





సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభించి తీరుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఇచ్చిన హామీని నిలబెటుటకోవడంలో వెనక్కి తగ్గమని అన్నారు. బిఆర్ఎస్ లాగా మాయమాటలు తమకు రావని కూడా అన్నారు. గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానీ వారు ఆందోళన చెందొద్దని.. రేషన్ కార్డు జారీ నిరంతర పక్రియ క్లారిటీ ఇచ్చారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందుతోందని హామీ ఇచ్చారు. జనవరి 26 నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు నాలుగు పథకాలను అమలు చేసి తీరుతామని.. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ దద్దమ్మలు ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ÷ర్ అయ్యారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ప్రతి పక్షాల మాటలు నమ్మి గందరగోళానికి గురి కావొద్దని ప్రజలకు సూచించారు. ప్రజా సంక్షేమం కోసం నేను, నా సతీమణి పద్మావతి నిరంతరం పని చేస్తామని పేర్కొన్నారు.

## తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

మొదటిపేజీ తరువాయి...

ఒప్పందంపై ఉర్సా క్లస్టర్ సీవోవో సతీష్ అబ్బూరి, సీఆర్వో ఎరిక్ వార్నర్ సంతకం చేశారు. అలాగే హైదరాబాద్‌లో మరో డేటా సెంటర్ కూడా ఏర్పాటు కానుంది. బ్లాక్ స్టోన్ సంస్థ రూ.4,500 కోట్ల పెట్టుబడు లు పెట్టేందుకు ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదర్చుకుంది. హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్‌ను బ్లాక్ స్టోన్ ఏర్పాటు చేయనుంది. ఏఐ ఆధారిత సేవలను డాటా సెంటర్ అందించనుంది. కాగా.. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతంగా కొనసాగింది. అనేక ప్రముఖ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చాయి. దాదాపు 10 ప్రముఖ కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదరగా.. 46 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక నేటితో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ముగియనుండటంతో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం కానున్నారు. దీంతో ఆయన శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.

పెరుగుదల వంటివి దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఈ క్రమలంఓ అధికార, విపక్షాలు బాధ్యతగా ముందుకు సాగాల్సిన సమయమిది. పార్లమెంట్ అనగానే విమర్శలు, ప్రతి విమర్శలతో కాలయాపన చేయడం, వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం సరికాదు. మారుతున్న కాలానుగుణంగా ప్రజల అవసరాల మేరకు ప్రతిపక్షాలు ఆయా అంశాలపై చర్చలు జరిగి ప్రభుత్వం నుంచి సమాధానం రాబట్టే ప్రయత్నాలు చేయాలి. పార్లమెంటులో ఒకకో సమస్యపై చర్చకు ఒక్కో విధానం ఉంది. అంతేతప్ప తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న చందంగా విపక్షం వ్యయహరించరాదు. ఇక అధికార పక్షం కూడా తామంతా గత పదేళ్లుగా బ్రహ్మాండంగా పనిచేశామని, భారత్‌ను ఉద్ధరించామన్న ధోరణి నుంచి బయటపడాలి. ప్రజలు ఏం కోనుకుంటున్నారో గుర్తించాలి. అంతర్గత చర్చలకు అవకాశం ఇవ్వాలి. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతున్నా..ప్రజల్లో మాత్రం వికసిత జీవితాలు కనిపించడం లేదు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం బలంగా ఉంది. పేదల అభివృద్ధి అటేనే దేశ అభివృద్ధి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే పేదలు బాగుపడాలి. కానీ పేదలు మరింత పేదలుగా మారుతున్నారు. మధ్యతరగతి ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో చర్చించాలి. ధరల పెరుగుదలను చూస్తుంటే ప్రబుత్వాలు ఎంత అధ్వాన్నంగా పాలన చేస్తున్నాయో గమనించాలి. నిత్యాసవర ధరలు, ఔషధాల ధరలు అడ్డదిడ్డంగా పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పడం కన్నా, గ్రామాలకు వెళ్లి నిరూపించాలి. ఎంపిలు డూడూ బసవన్నల్లాగా తలూపకుండా సమస్యల పై చర్చించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, సకాలంలో రుణాలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. అందుకే బడ్జెట్‌లో విస్తృత చర్చ జరగాలి. అలాగే సామాన్యులు బతకడమెలా అన్నది పాలకులు ఆలోచించినప్పుడే దేశ ఆర్థికవృద్ధి సాధ్యం కాగలదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగి నప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించ బోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొంటూ..రాజకీయ పబ్బం గడుపుతున్నారు. విజన్ డాక్యుమెంట్ల పేరుతో ఇంకెంతోకాలం వంచించలేదు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ వే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్న వారు అందుకు తగ్గట్లుగా ప్రణాళికలు సిద్ధంచేయాలి. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ మోతలను సంస్కరించాలను కోవడం లేదు. ఆదాయపన్నును పరిశీలించడం లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో చర్చించాలి. కేవలం లెక్కలు చెప్పి బుకాయించడం కుదరదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గుర్తించాలి. అధికారులు వేసే లెక్కలకు తలూపడం కాకుండా క్షేత్రస్థాయి సమస్యలను చర్చించినప్పుడే వికసిత భారత్ సాధ్యం కాగలదు. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల నుంచి లక్షా 70వేల కోట్ల వరకు చూసి మురిసిపోతున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించినా, జిఎస్టీ లాంటి పన్నులు మోత మోగిస్తున్న తీరు ప్రజల దివాళాను సూచిస్తోంది. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో జీవిస్తున్నారు. మంచి రోజులు వస్తాయన్న నమ్మకంతో బతుకుతున్నారు. అలాంటి వారికి బడ్జెట్ స్వాంతన కావాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావాలి. బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఇవన్నీ కూడా బడ్టెట్ పద్దుల్లో చర్చించాల్సి ఉంది. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి. అందమైన ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. అప్పుడే సామాన్యులకు అండగా ప్రభుత్వం ఉందన్న నమ్మకం కలుగుతుంది.

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని 29వ వార్డు కౌన్సిలర్ అనంతుల యాదగిరి గౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గురువారం 29వ వార్డు తాళ్లగడ్డ వార్డు సమావేశంలో ఆయన పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇల్లు ఇంటి స్థలం ఉన్నవారు రేషన్ కార్డుల దరఖాస్తులు ఇందిరా రైతు భరోసా సంక్షేమ పథకాలను సూర్యాపేట పట్టణ వార్డు ప్రజలు అందరూ వినియోగించుకోవాలని ప్రజలకు తెలియపరిచారు. సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో సూర్యాపేట ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందని సంక్షేమ పథకాలు నిరుపేదల ప్రజలకు అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతుల నాగరాజు, నర్సింగ్ మహేష్, నాగరాజు, వార్డు ఆఫీసర్ వసుంధర, ఆర్పీలు, అంగన్వాడి టీచర్లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి మెడలోంచి పుస్తెలతాడు చోరీకి యత్నం



దుబ్బాక యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ఆరుబయట ఇంటి పరిసరాలను శుభ్రం చేస్తున్న ఒక వృద్ధురాలి మెడలో ఉన్న పుస్తెలతాడును ఇద్దరు దొంగలు చోరీకి ప్రయత్నించగా, వారిద్దరిని గురువారం అదుపులోకి తీసుకుని, రిమాండ్ కు తరలించినట్లు దుబ్బాక ఎస్ఐ వి.గంగరాజు తెలిపారు. దుబ్బాక మండలంలోని హబ్సిపూర్ గ్రామానికి చెందిన బట్టు లక్ష్మీ అనే వృద్ధురాలు వారి ఇంటి ముందు ఈ నెల 20వ తేదీన ఉదయం పరిసరాలను శుభ్రం చేస్తుండగా, రెండు రోజులపాటు రెక్కీ నిర్వహించిన ఇద్దరూ గుర్తు తెలియని దొంగలు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలో ఉన్న పుస్తెలతాడును చోరీ చేసేందుకు యత్నించారు. వెంటనే వృద్ధురాలు అరవడంతో, అక్కడికి చేరుకున్న ఇరుగుపొరుగు వారిని చూసి, ఇరువురు దొంగలు ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. వెంటనే జరిగిన ఘటన విషయం తెలుసుకున్న దుబ్బాక పోలీసులు ఆ ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాలను పూర్తిస్థాయిలో పరిశీలించగా, అదే గ్రామానికి చెందిన జోగు ప్రవీణ్, జోగు భాను అనే ఇద్దరు కూలి పని చేసుకునే వ్యక్తులను నిందితులుగా గుర్తించారు. అనంతరం నిందితులు అప్పటినుంచి పరారీలో ఉన్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం దుబ్బాక పట్టణంలోని శివాజీ విగ్రహం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా, హబ్సిపూర్లో చోరీకి ప్రయత్నించిన ఇద్దరు దుండగులు ప్రవీణ్, బాను ద్విచక్ర వాహనంపై వస్తూ పోలీసులను చూసి, పారిపోయే ప్రయత్నం చేశారు వెంటనే పోలీసులు వారిద్దరిని అదుపులోకి తీసుకొని దుబ్బాక పోలీస్ స్టేషన్కు తరలించారు. విచారణలో తామే వృద్ధురాలి మెడలోంచి పుస్తెలతాడును చోరీ చేసేందుకు ప్రయత్నించినట్టు అంగీకరించారు. అనంతరం వారిద్దరిని దుబ్బాక కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మన చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లయితే, తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, దానితోపాటు ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు ఇంట్లో విలువైన వస్తువులు ఉంచుకోకూడదని తెలిపారు. రోజుల తరబడి వెళ్లేవారు తప్పనిసరిగా స్థానిక పోలీసులకు సమాచారం తెలపాలని సూచించారు రద్దీ ప్రాంతాల్లో తప్పనిసరిగా నిఘా నేత్రాలను అమర్చుకోవాలని అన్నారు.

ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా ఉంది. ఎన్టీఆర్‌కు భారతరత్న సాధించేందుకు టీడీపీ నేతలు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే దళిత్ ఐకన్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీ రామ్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ కూడా ఎప్పటి నుంచో ఉంది. గతంలో చాలాసార్లు బీఎస్పీ అధినేత్రి, యూపీ మాజీ సీఎం మాయావతి ఈ డిమాండ్‌ను కేంద్రం ముందుంచారు. అలాగే సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్, వీర్ సావర్కర్, జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయ్ పూలె, బీహార్ తొలి సీఎం శ్రీకృష్ణ సింగ్, బీపీ మండల్, ఒడిశా మాజీ సీఎం బీజూ పట్నాయక్ తదితరులు కూడా భారతరత్న రేసులో ఉన్నారు. ఈసారి దేశ అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నను ఎవరికి ప్రకటిస్తారన్న అంశంపై ఆసక్తికర చర్చ మొదలయ్యింది. ఎప్పటిలానే పలువురు రాజకీయ ప్రముఖులకు భారత రత్న ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. మరికొందరు ప్రముఖుల పేర్లు కూడా భారత రత్న రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రిపబ్లిక్ డే వేళ త్వరలోనే భారత రత్న పురస్కారాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించే అవకాశముంది. మరి భారతరత్న పురస్కారం రేసులో ఉన్న ప్రముఖులను పరిశీలిస్తే.. భారత రత్న పురస్కార రేసులో ధివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా, ధివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ముందున్నట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. గత ఏడాది అక్టోబర్ మాసంలో రతన్ టాటా కన్నుమూశారు. ముందు నుంచే ఆయనకు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. మరణానంతం ఈ డిమాండ్ మరింత బలపడింది. రతన్ టాటాకు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మహారాష్ట్ర కేబినెట్ తీర్మానం కూడా చేసింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గత ఏడాది డిసెంబరు 26న కన్నుమూశారు. ఆయనకు భారత రత్న ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీతో పాటు కొందరు ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు కూడా కోరుతున్నాయి. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మృతి స్థల్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీనితో పాటు మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇస్తే ఆశ్చర్యపోనక్కర్లేదని ఢిల్లీ వర్గాల సమాచారం. కాంగ్రెస్‌తో సుదీర్ఘ అనుబంధం కలిగిన



మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి 2019లో భారత రత్న ఇచ్చిన మోదీ సర్కారు.. 2024లో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు ఈ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించడం విశేషం. ఈ సారి మూడు లేదా నాలుగురికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. రిపబ్లిక్ డేకి ముందు లేదా ఆ తర్వాత దీనికి సంబంధించి ప్రకటన వచ్చే అవకాశమున్నట్లు సమాచారం. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికల ఉండటంతో.. ఆ తర్వాత భారతరత్న పురస్కారాలను ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కాగా గత ఏడాది (2024) ఐదుగురు ప్రముఖులకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. బీహార్ మాజీ సీఎం కర్పూరీ ఠాకుర్, బీజేపీ అగ్రనేత ఎల్కే అద్వానీ, మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చౌదరీ చరణ్ సింగ్ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు భారత రత్న ప్రకటించారు. తొలిసారిగా ఒక సంవత్సరంలో ఎక్కువ మందికి భారతరత్న ప్రకటించడం విశేషం. గతంలో 1999లో నలుగురికి భారత రత్న ప్రదానం చేయడమే ఇప్పటి వరకు గరిష్ఠంగా ఉంది. 1954 నుంచి ఇప్పటి వరకు భారత రత్న పురస్కారం జాబితాలో చోటు దక్కించుకున్న వారి సంఖ్య 53కు చేరింది. ఈ సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉంది.

## ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందుతాయి



దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : అక్బర్ పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల గురించి గ్రామసభ నిర్వహించారు.లిస్టులో పేర్లు వచ్చిన వారి పేర్లను అధికారులు చదివి వినిపించారు.ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ జనవరి 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నాలుగు పథకాలను ప్రజలకు ప్రజా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. గ్రామ సభలో అర్హుల పేర్లు లేకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రజా ప్రభుత్వం కల్పించిందని తెలిపారు.ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ నరేందర్ రెడ్డి, కార్యదర్శి అమరేష్, ఏఈవో అనూష, టీఏ తిరుపతి రెడ్డి, హెడ్ మాస్టర్ రాజేశ్వర ప్రసాద్, అంగన్వాడి టీచర్ వెంకటలక్ష్మి, ఆశ వర్కర్ కవిత, గ్రామ అధ్యక్షుడు వేల్పుల యాదగిరి ముదిరాజ్, మాజీ ఎంపిటిసిలు పాతూరి శ్రీనివాస్ గౌడ్, యాదగౌడ్, ఇద్దరమ్మా కమిటీ సభ్యులు బాలరాజ్ గౌడ్, యాదగిరి, పరశురాములు, గోపరి రమేష్, ఎల్లం యాదవ్, వెలుపుల నాగరాజు, కనకరాజు, బాల మల్లు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్

దుబ్బాక, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : సిఎం రిలీఫ్ ఫండ్ స్కీం దేశానికే ఆదర్శం అని కౌన్సిలర్ గొనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ పరిధిలో చేల్లాపూర్ రెండవ వార్డ్ లో గురువారం రాష్ట ముఖ్యమంత్రి సహాయనిది నుండి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మంజూరు చేయించారు. ఈ విషయాన్ని స్థానిక కౌన్సిలర్ గోనేపల్లి దేవలక్ష్మి వార్డుకు చెందిన బాధితుడు మద్దికుంట మహేష్ కు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డుకు చెందిన నాయకులు చెరుకు నవీన్, యండి సోహెల్ పాల్గొన్నారు.

## తిరుచానూరులో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : రాష్ట్రవ్యాప్తంగా ఐటీ మినిస్టర్ టిడిపి యువ నాయకుడు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్న విషయం విధితమే. ఈ క్రమంలో తిరుచానూరు నవజీవన్ అందుల పాఠశాలలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనల మేరకు టిడిపి తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి టిడిపి తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ ను కట్ చేసే ఒకరికి ఒకరు తినిపించుకొని నారా లోకేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే నవజీవన్ అందుల పాఠశాలలో గల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తిరుపతి టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనల మేరకు ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థుల మధ్య నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీల మేరకు చంద్రగిరి నియోజకవర్గ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో చంద్రగిరి నియోజకవర్గం నారా లోకేష్ మార్గదర్శకంలో పులివర్తి నాని నాయకత్వంలో మరింత అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియుసి కార్యనిర్వాహణ కార్యదర్శి అమ్మినేని మధు తిరుపతి మండల తెలుగు యువత అధ్యక్షుడు సురేంద్ర జిల్లా తెలుగు యువత హరి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భావిభారత పౌరులైన విద్యార్థులు కళాశాలలు పెట్టే ఒత్తిళ్లకు బలవుతు న్నారు. వారానికి ఏడు రోజుల పాటు ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు చదువుల పేర విద్యార్థులు కార్పొరేట్ విద్యా సంస్థలలో బంధీలవుతున్నారు. ఈ ఒత్తిడిని తట్టుకోలేక అనేక సమస్య లను ఎదుర్కొంటున్నారు. ఫీజులు కడుతున్న తల్లిదండ్రులు ర్యాంకుల మాయలో పడి, దాని వలన జరిగే నష్టాన్ని గ్రహించలేకపోతున్నారు. నిబంధనలు ఇలా చెప్తున్నాయి: రాష్ట్రంలో దాదాపుగా 13,249 ప్రైవేట్ స్కూళ్లు, 3568 ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో అధిక భాగం కార్పొరేట్ విద్యా సంస్థలే. ఇక్కడ లక్షలాది మంది చదువుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైమరీ పాఠశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు, యు.పి, ఉన్నత పాఠశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే తరగతులు నిర్వహించాలి. వీటిలో కూడా వారానికి మూడు రోజులు గంటపాటు ఆటలు ఆడించాలి. ఇక కళాశాలల విషయానికొస్తే ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే నిర్వహించాలి. మన రాష్ట్రంలో 90 శాతం విద్యా సంస్థలు నిబంధనలు పాటించిన పాపాన పోలేదు.

రద్దు వలన ఒత్తిడి తగ్గుతుందనుకోవడం హాస్యాస్పదం. అసలు కార్పొరేట్ విద్యా సంస్థల అధిపతి అయిన మంత్రి పి.నారాయణను విద్యా కమిటీలో పెట్టడం ద్వారా ప్రభుత్వం ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందో అర్థం కావడం లేదు. ఈ మధ్యనే పాఠశాలలో వంద రోజుల కార్యక్రమం పెట్టింది. వంద రోజులు పాటు విశ్రాంతి లేకుండా చదువుల పేరుతో విద్యార్థులను వేధిస్తే వారు ఏమైపోతారోననే ఆలోచన కూడా లేకుండా పోయింది.

**తల్లిదండ్రులారా ఆలోచించండి:** తమ పిల్లల బంగారు భవిష్యత్తు కోసం కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేరుస్తున్న తల్లిదండ్రులు ఒక విషయం ఆలోచించాలి. విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కాదు కదా అసలు వారికి భవిష్యత్తు లేకుండా పోతుంది ఈ విధానాల వల్ల. అనేక మంది విద్యార్థులు ర్యాంకుల వేటలో సాగలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇంకొంతమంది విద్యార్థులు ఒత్తిడిని లోలోపల దాచుకుంటూ ఆరోగ్య సమస్యలను కొనితెచ్చు కుంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నిబంధనలకు అనుగుణంగా తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ఇదే సందర్భంలో తల్లిదండ్రులు విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని గ్రహించాలి. ఆ ఒత్తిడిని అధిగమించేలా ప్రణాళికలు రూపొందించాలి.

నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : తెలంగాణలో గన్ కల్చర్ పెరుగుతోంది. ఇందుకు కారణాలు ఏమైనా.. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. దీంతో క్షేత్రస్థాయిలో పనిచేసే పోలీసులకు మళ్లీ ఆయుధాలు ఇవ్వాలనే అంశంపై ఉన్నతాధికారులు ఆలోచన చేస్తున్నట్టు తెలిసింది. దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నారని పోలీస్ శాఖలో చర్చలు జరుగుతున్నా యి.దాదాపు పదేళ్ల కిందట సూర్యాపేట బస్టాండులో సిమీ ఉగ్రవాదులు ఇద్దరు పోలీసులను కాల్చి చంపేశారు. అప్పుడే పోలీసు లకు ఆయుధాలు ఇవ్వాలని భావించారు. కానీ అమలు కాలేదు. ఇటీవల హైదరాబాద్ నగరం అఫ్జల్‌గంజ్ ఘటనతో మళ్లీ అంశం తెరపైకి వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదం బలంగా ఉన్న సమయంలో.. ప్రభావిత ప్రాంతాల్లోని పోలీస్‌స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు ఉండేవి. ఒకవేళ మావోయిస్టులు దాడి చేసినా.. సిబ్బంది ఆయుధాలతో ఎదుర్కొనేలా చర్యలు తీసుకున్నారు.గతంలో ఎస్సై, ఆపై స్థాయి అధికారుల వద్ద ఆయుధాలు ఉండేవి. స్టేషన్లలోనూ ఆయుధాలను అందుబాటులో ఉంచేవారు. అయితే.. వామపక్ష తీవ్రవాదం కాస్త తగ్గిన తర్వాత ఈ విధానానికి తెరదించారు. కేవ లం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే స్టేషన్ హౌస్ ఆఫీసర్,

మరో ఐదుగురు గాయపడ్డారు.2014లో మరో ఘటన జరిగింది. నకిలీ నోట్ల కేసులో తనను పట్టుకోవడానికి వచ్చిన పోలీసులపై రౌడీషీటర్ ఎల్లం గౌడ్ కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఈశ్వరయ్య అనే కానిస్టేబుల్ చనిపోయారు. 2015 ఏప్రిల్ 2న సూర్యాపేట బస్టాండ్‌లో అస్లాం, ఎజాజుద్దీన్ అనే ఇద్దరు సిమీ ఉగ్రవాదులు.. కానిస్టేబుల్ మెట్టు లింగయ్య, హోంగార్డు కుమ్మరి మహేష్‌లను కాల్చి చంపారు. వారిని వెతుక్కుంటూ వెళ్లిన ఎస్సై సిద్దయ్య, కానిస్టేబుల్ నాగరాజులపై కాల్పులు జరిపి చంపేశారు.తాజాగా కర్ణాటకలోని బీదర్‌లో దోపిడీకి పాల్పడ్డ ఇద్దరు నిందితులు.. డబ్బు సంచులతో హైదరాబాద్ వచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పుర్ వెళ్లేందుకు బస్సు ఎక్కడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో మరోసారి కాల్పులు జరిపారు. ఇటీవల నార్త్ ఇండియా నుంచి తెలంగాణలోకి విచ్చలవిడిగా గన్‌లు రవాణా అవుతున్నాయనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రమాదం పొంచి ఉందనే హెచ్చరికలు ఉన్నాయి. ఈ పరిణామాలతో క్షేత్రస్థాయిలో పోలీసులకు కూడా ఆయుధాలు ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఈ అంశంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటారని పోలీస్ శాఖ చర్చ జరుగుతోంది.

# హైదరాబాద్ పాడ్ ట్యాక్సీ?

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే. కొన్నిసార్లు ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద గంటల తరబడి వెయిట్ చేయాల్సిన పరిస్థితి. కి.మీ మేర వాహనాలు బారలు తీరుతాయి. అలా ట్రాఫిక్‌లో చిక్కుకుపోవటం నరకంలా అనిపిస్తుంటుంది. దీంతో చాలా మంది మెట్రోలను ఆశ్రయిస్తున్నారు. మెట్రో ట్రైన్లలో నగరం ఓ మూల నుంచి మరో మూలకు వెళ్లేవారు ఈజీగా ప్రయాణాలు సాగిస్తున్నారు. త్వరలో మరింత ఈజీగా ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జర్నీ చేయవచ్చు. నగర ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెడుతూ.. పాడ్ ట్యాక్సీలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రభుత్వం-మెట్రోరైల్ లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్) భాగస్వామ్యంతో వీటిని అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారుపాడ్ ట్యాక్సీలను పర్సనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్‌గా వ్యవహరిస్తుంటారు. ఇవి బ్యాటరీ లేదంటే కరెంట్‌తో పని చేస్తాయి. పర్యావరణహితంగా ఉండే కారు లాంటి క్యాబిన్‌లో 6-8 మంది ప్రయాణించొచ్చు. వీటిలో డ్రైవర్లు ఉండరు. ప్రయాణికులు ఇందులో కూర్చున్న తర్వాత.. తాము వెళ్లాలనుకునే గమ్యాన్ని ఎంచుకోవటానికి టచ్ ప్యాడ్లు ఉంటాయి. అక్కడ క్లిక్ చేస్తే చేరాల్సిన గమ్యాలకు తీసుకెళ్తాయి. బస్టాండ్లు, మెట్రో స్టేషన్ల నుంచి నేరుగా ఆఫీసులకు వెళ్లేలా వీటిని రూపొందిస్తారు. భారీ టవర్లు ఉండే భవనాలు, కార్యాలయాలకు కూడా వెళ్లేలా డిజైన్ చేస్తారు. అందుకోసం ప్రత్యేకంగా మార్గాలను ఏర్పాటు చేస్తారు.రానున్న మూడేళ్లలో ఈ పాడ్ ట్యాక్సీలను హైదరాబాద్ నగరంలో పట్టాలెక్కించాలని యోచిస్తున్నారు. ముందుగా నగరంలో అత్యంత రద్దీగా ఉండే రెండు మార్గాల్లో తీసుకొచ్చేందుకు కసరత్తు చేస్తున్నారట. రాయదుర్గం - కొండాపూర్, రాయదుర్గం - నాలెడ్జ్ సిటీ మార్గం మధ్య ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ రెండింటి మధ్య దూరం 14.8 కి.మీ. కాగా.. మొత్తం 55 స్టాప్‌లు ఏర్పాటు చేయనున్నారు. వీటి గరిష్ఠ వేగం గంటకు 40 కి.మీ.హెచ్ఎంఆర్ఎల్ డీపీఆర్ ప్రకారం.. ట్రాఫిక్ రద్దీ వేళల్లో ఈ పాడ్‌కార్ల ద్వారా గంటకు 10 వేల మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాన్ని చేరుకుంటారని అంచనా. రోజుకు లక్ష మందిని ఈజీగా గమ్యస్థానాలకు చేర్చవచ్చు. ఈ రకమైన వ్యవస్థతో హైదరాబాద్‌లో పట్టణ రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ముంబైలోని బాంద్రా-కుర్ల కాంప్లెక్స్ మధ్య పాడ్ ట్యాక్సీ కారిడార్ వ్యవస్థ నిర్మితమవుతోంది. గ్రేటర్ నోయిడా నుంచి నోయిడా ఎయిర్‌పోర్ట్ వరకు మరో లైన్ నిర్మించేందుకు డీపీఆర్ సిద్ధమైంది. హైదరాబాద్ విషయానికొస్తే.. మెట్రోరైల్ లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్) రూ.1,480 కోట్ల అంచనా వ్యయంతో డీపీఆర్ సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా లేదా ఫిబ్రవరి మొదటి వారంలో డీపీఆర్‌ను ప్రభుత్వానికి సమర్పించి ఆ తర్వాత అనుమతులు, నిధులు కోరనున్నట్లు తెలిసింది.

# నీటి కష్టాలకు చెక్..



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : ఎండాకాలం వచ్చిందంటే చాలు.. హైదరాబాద్ నగరంలో నీటి కష్టాలు మె?దలవుతాయి. హైటెక్ సిటీ నుంచి బస్తీల వరకు ఎక్కడ చూసినా వాటల్ ప్రాబ్లమే. స్లమ్ ఏరియాల్లో అయితే పరిస్థితి మరింత దారుణంగా ఉంటుంది. అక్కడ వారం, పది రోజులకు ఒకసారి కూడా నీళ్లు రావు. గ్రౌండ్ వాటర్ అడుగంటిపోవటంతో ప్రతిసారీ ఇదే పరిస్థితి ఎదురవుతుంది. మరో రెండు నెలల్లో సమ్మర్ మె?దలు కానుంది. దీంతో ఈసారి ఎటువంటి నీటి కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందోనని నగరవాసులు ఇప్పట్నుంచే టెన్షన్ పడుతున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్ సర్కార్ తీపి కబురు చెప్పింది. ఈసారి నీటి కష్టాలకు చెక్ పెట్టేందుకు కీలక నిర్ణయం తీసుకుంది.హైదరాబాద్ మహానగరం దాహార్తిని తీర్చేందుకు గోదావలి జలాలను వాడుకోవాలని డిసైడ్ అయింది. 20 టీఎంసీల గోదావరి జలాలను నగరానికి తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. గోదావరి రెండో దశ ప్రాజెక్టుకు వారంలో టెండర్లు పిలిచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రూ.7,360 కోట్లతో ఈ ప్రాజెక్టును చేపట్టనుండగా.. రానున్న 24 నెలల్లో పూర్తిచేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు మరో రెండ్రోజులు వెల్లడికానున్నాయి. గోదావరి నుంచి రెండో దశలో 15 టీఎంసీలు, మూడో దశలో 5 టీఎంసీలు నీటికి తీసుకురావాలని గతంలోనే నిర్ణయించారు. అయితే నగర తాగునీటి అవసరాలు భారీగా పెరిగిన నేపథ్యంలో రెండో దశలోనే 20 టీఎంసీలు తీసుకురావాలని తాజాగా డిసైడ్ అయ్యారు.హైదరాబాద్ నగర ప్రజల తాగునీటి అవసరాలు తీర్చటంతో పాటుగా రేవంత్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టులో భాగంగా జంటజలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలు తీసుకురానున్నారు. మె?త్తం నగర ప్రజల తాగునీటి అవసరాలకు 30 టీఎంసీలు కేటాయించగా.. ప్రస్తుతం 10 టీఎంసీలు వినియోగించుకుంటున్నారు. మరో 20 టీఎంసీల నీటి తరలింపునకు తాజాగా ప్రభుత్వం సిద్ధమైంది. ప్రస్తుతం రోజుకు 550 ఎంజీడీల నీటిని నగరానికి సరఫరా చేస్తున్నారు. నగర ప్రజల అవసరాలకు ఇవి ఏమాత్రం సరిపోవడం లేదు. ఈ నేపథ్యంలో ప్రతిపాదించిన గోదావరి జలాలు తరలిస్తే.. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారం లభించనుంది.

## కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

**-జాబ్ కార్డు నిబంధనలు ఎత్తివేయాలి**

**-వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**

మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని,జాబ్ కార్డు నిబంధనలు ఎత్తివేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు. గురువారం మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించిందని ఇప్పుడు ఆగ మేఘాల మీద జాబ్ కార్డు 20 రోజుల పని దినాలు నిబంధనలు పెట్టి కూలీల సంఖ్యను కుదించి కష్టజీవులకు ఈ పథకం దూరం చేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి జాబ్ కార్డ్ నిబంధనలను ఎత్తివేసి భూమిలేని నిరుపేదలకు ఈ పథకం వర్తింపజేసి పేద కూలీలను ఆదుకోవాలన్నారు.అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, కూలీలు, ఉన్నారు.




# మరో నిరంకుశ చర్య

వైస్ ఛాన్సలర్ల నియామకంపై గవర్నర్లకు పూర్తి అధికారం కల్పిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జారీ చేసిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రాష్ట్రాల హక్కులకు పాతర వేయడమే! ఈ నోటిఫికేషన్ ద్వారా ఉన్నత విద్యా వ్యవస్థలో ఊహించడానికి కూడా సాధ్యం కాని మార్పులను కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం తలపెట్టింది. వాటిలో అత్యంత కీలకమైనది వైస్ ఛాన్సలర్ల నియామక నిబంధనలను పూర్తిగా మార్చడానికి ప్రతిపాదించడం. వీరి నియామకాలకు సంబంధించి ఇప్పటి వరకు ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పాత్రను పూర్తిగా తొలగించడంతో పాటు, అన్ని అధికారాలను గవర్నర్లకు అప్పగించాలని పేర్కొనడంతో పాటు, వైస్ ఛాన్సలర్లకు ఎంపికకు సంబంధించిన విద్యాపరమైన అర్హతలను సడలించారు. విశ్వవిద్యాలయాలంటేనే మేథో నిలయాలు! వేనవేల చర్చలకు, భావాల ఘర్షణకు, నూతన ఆవిష్కరణలకు కేంద్రాలు! ఒక్క మాటలో చెప్పాలంటే భవిష్యత్ దేశ నిర్మాణం ఇక్కడే జరుగుతుంది. అటువంటి సంస్థకు నాయకత్వం వహించే వ్యక్తి ఎలా ఉండాలి? తాజా మార్గదర్శకాల ప్రకారం ప్రైవేటు రంగానికి చెందిన వారితో పాటు, ఎటువంటి అకడమిక్ అనుభవం లేని వారిని కూడా వైస్ ఛాన్సలర్లగా నియమించే అవకాశం ఉంది. పైగా దీనికి సంబంధించి ఎటువంటి సెర్చి కమిటీలు, అధ్యయనాలు, పరిశీలనలు ఉండవు. అంతా గవర్నర్ కన్నుసన్నల్లోనే! కీలకమైన బోధన, బోధనేతర సిబ్బందికి సంబంధించిన నియామకాల్లోనూ ఇటువంటి మార్పులనే కేంద్రం తాజాగా ప్రతిపాదించింది. గవర్నర్‌కు అప్పగించే అధికారాలు నిజానికి కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉంటాయన్నది ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మతతత్వ, కార్పొరేట్ శక్తుల కలయికగా నరేంద్రమోడీ ప్రభుత్వం ఉందన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అనేక కీలక రంగాలను సంఘ్ పరివారంతోనూ, ఆ భావజాలంతోనూ నింపిన ఘనత కేంద్ర సర్కారుకు ఉంది. ఇప్పుడు ఉన్నత విద్యా రంగాన్ని అటువంటి మౌఢ్యపు ఆలోచనలతో మెదళ్లను నింపుకున్న వారితోనూ, ఆ భావజాలాన్ని ప్రచారం చేసే వారితోనూ నింపివేయడానికే ఈ కుటిల ఎత్తుగడలకు పాల్పడుతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పనిలోపనిగా ఉన్నత విద్యను పూర్తి స్థాయిలో వ్యాపార మయం చేసి తమ




కార్పొరేట్ బాస్‌ల ఆకాంక్షలను నెరవేర్చడానికి కూడా ప్రతిపాదిత మార్పులు ఉపయోగపడతాయి. అందుకే, రాష్ట్ర ప్రభుత్వాలతో, విద్యారంగ నిపుణులతో ఏ మాత్రం చర్చించకుండా, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం, యుజిసి ఈ ముసాయిదాను రూపొందించి విడుదల చేశాయి. ఈ చర్య పూర్తిగా అప్రజాస్వామికం! రాజ్యాంగపు 42వ సవరణ ద్వారా ఉన్నత విద్యను రాష్ట్ర జాబితా నుండి, ఉమ్మడి జాబితాలోకి బదిలీ చేశారు. దీనర్థం కేంద్ర ప్రభుత్వానికి విశేషాధికారాలు కట్టబెట్టినట్లు కాదు. రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్ రాష్ట్రాల జాబితాలోని 32వ అంశం ప్రకారం విశ్వవిద్యాలయాలను స్థాపించడానికి, పర్యవేక్షించడానికి రాష్ట్రాలకు అధికారం ఉంది. అందువల్లే, వివిధ రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాలు ఆ యా రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన చట్టాల ప్రకారమే నడుస్తాయి. ఆర్టికల్ 66 ప్రకారం ఉన్నత విద్యాలయాలు, పరిశోధన సంస్థలకు మధ్య సమన్వయం చేయడానికి, ప్రమాణాలు నిర్దేశించడానికి మాత్రమే కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది. 1949 ఆగస్టు 31న రాజ్యాంగ సభలో జరిగిన చర్చకు సమాధాన మిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడా ఇదే విషయాన్ని మరింత స్పష్టంగా చెప్పారు. యూనివర్శిటీలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల నిర్వహణ కోసం అవుతున్న ఖర్చులో 80 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తున్నాయి. అయితే, ఈ వాస్తవ పరిస్థితులు, రాజ్యాంగ నిర్దేశాలను కేంద్రంలోని మోడీ సర్కారు నామమాత్రంగా కూడా పట్టించుకోవడం లేదు. అందుకే, కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు ఈ చర్యపై తీవ్రంగా స్పందించాయి. రెండు రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానాలు చేశాయి. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విద్యాశాఖ మంత్రులు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్‌డిఎ యేతర పాలిత రాష్ట్రాల ప్రభుత్వాలకు లేఖలు రాశారు. ఆ రెండు రాష్ట్రాలే కాదు. ఉన్నత విద్యను కాషాయీకరించడాన్ని, వ్యాపారమయం చేసే ఎత్తుగడలను తిప్పికొట్టడానికి జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి. రాజ్యాంగాన్ని, అది నెలకొల్పిన విలువలను రక్షించుకోవాలి.

దివస్ గా ప్రభుత్వం ప్రకటించి ప్రతి ఏటా జనవరి 23 రోజున నిర్వహిస్తున్న సందర్భంగా మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యుఏసి, ఎన్ఎస్ఎస్, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో పరాక్రమ దివస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్. పరిషయ్య మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతోమంది అనేక త్యాగాలు చేసి భారతజాతి స్వేచ్ఛ కోసం పోరాడినారని అందులో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అత్యంత ముఖ్యమైన వ్యక్తి అని బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ఆయన విప్లవోద్యమాన్ని నడిపాడని అన్నారు. ఆయన సేవలు మరువరానివని కొనియాడారు. చరిత్ర అధ్యాపకులు సతీష్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని ఎదిరించి రెండవ ప్రపంచ యుద్ధ సమయంలోఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి జపాన్ సహకారంతో భారతదేశానికి స్వాతంత్ర్యం తేవడానికి చలో ఢిల్లీ అనే నినాదంతో బ్రిటిష్ వారిపై యుద్ధం చేశాడని ఆయన చివరి శ్వాస వరకు దేశం కోసం పోరాటం చేశారని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, మానస ,రజిత శ్వేత బిందు ,సహజ , ఫర్జానా బోధనేతర సిబ్బంది అశోక్,సుధాకర్,రాజు,దుర్గరాజు,సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

రాయచోటి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, నారా లోకేష్ జన్మదినం సందర్భంగా గురువారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి రాయచోటి నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.రక్తదాన శిబిరంలో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కార్యాలయాలలో భారీగా రక్తదాన శిబిరాలు, కేక్ కట్ చేయడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దీంతో నేడు మంత్రి క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, మరొకరికి ప్రాణదాతలు అవుతారన్నారు. కొన్ని సమయాలలో రక్తం దొరకక పేషెంట్లు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటి వారికి మనం ఇచ్చే రక్తం ద్వారా వారి ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలన్నారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.



భారతదేశంలోని విశ్వవిద్యాలయాల్లో భారతీయ భౌతిక తత్వ శాస్త్రాన్ని బోధించకపోవడం వలన భారతీయ తాత్విక మూలాలు విద్యార్థులకు, ఆధునిక మేధావులకు అందడంలేదు. అసలు నిజానికి భారతీయ మొదటి తత్వశాస్త్ర భాగాలుగా చార్వాకం, జైనం, బౌద్ధం, సాంఖ్యం ప్రసిద్ధమైనవిగా చెప్పబడినవి. సర్వదర్శన సంగ్రహంలో వీటినే తత్వశాస్త్ర మొదటి దర్శనాలుగా ప్రకటించారు. ఈనాడు అన్ని కేంద్ర విశ్వవిద్యాలయాల్లోను, రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లోను తత్వశాస్త్ర విభాగాల్లో చార్వాకాన్ని చెప్పకపోవడం వలన వేదాలే మొదటివి అనుకునే పరిస్థితి వచ్చింది. కాని నిజానికి వేదాలు భారతీయ భౌతికవాదాన్ని పూర్వపక్షంగా వచ్చినవే. భారతదేశం ప్రధానంగా నదీ నాగరికతతో పాటు మాతృస్వామికమైన దేశం. నిప్పు, నీరు, గాలి, నేలను జీవన విధానంగా మలుచుకోన్న దేశం. ఈ మూలాలు విశ్వవిద్యాలయాలలో విద్యార్థులకు తెలియకపోతే వారికి ప్రాకృతిక భౌతిక జ్ఞానం తగ్గుతుంది. ఇప్పుడు ప్రయాగలో జరుగుతున్న కుంభమేళా నదీ నాగరికతను ఎలా విధ్వంసం చేస్తుందో తెలుసుకోలేరు. భారతదేశంలో తత్వ శాస్త్రమంటే ఆధ్యాత్మిక వాదంగా ప్రచారం చేశారు. తత్వశాస్త్రమనగానే ఆత్మ గురించో, పరలోకం గురించో చెప్పేదనే భావన ఏర్పడింది. నిజానికి భౌతికాంశాల నుండి రూపొందిన దాన్నే తత్వ శాస్త్రం అంటారు. భారతదేశంలో అతి ప్రాచీన జాతులు ఈ తాత్వికాంశాల మీద సుదీర్ఘమైన చర్చ చేశారు. శరీరానికి, చైతన్యానికి ఉన్న సంబంధాన్నీ మానవునికీ ప్రకృతికి ఉన్న సంబంధాన్నీ విశ్వ పరిణామాన్ని, మానవ పరిణామాన్నీ భౌతిక దృక్పథంతో వారు వివేచించారు. మానవునికి తన చుట్టూ వున్న ప్రకృతి, సమాజం పట్ల ఉదయించిన అనేక ప్రశ్నలకు వారు భౌతిక దృక్పథంతో సమాధానం వెతికారు. మానవుడు భౌతిక ప్రపంచం నుండి ప్రభవించడం వల్ల అతని ఆలోచనలు, భావాలు, ఊహలు భౌతిక వాస్తవికత వైపే మొదట్లో పయనించాయి. నిప్పునీ, నీరునీ, గాలినీ, భూమినీ వాటి భౌతిక రూపాలను తెలుసుకోవడమే మానవుని అభివృద్ధి సోపానం. నిప్పుని, నీరునీ, గాలినీ, భూమినీ వాటి భౌతిక రూపాలను తెలుసుకోవడానికి ముందు, దాని భౌతిక శక్తిని అర్థం చేసుకోక ముందు వడివడిగా ముందుకు నడవలేకపోయాడు. నిప్పు మానవ సామాజిక పరిణామంలో కీలక పాత్ర వహించింది. నిప్పుని ఆరాధించిన జాతుల కంటే, నిప్పుని భౌతిక శక్తిగా గుర్తించిన జాతులు శక్తివంతంగా ముందుకు నడిచాయి. నిప్పు మానవ జీవితాన్ని ఒక భౌతిక శక్తిగా ప్రభావితం చేసింది. భారతదేశంలో చార్వాకులు నిప్పుకి 'భౌతిక శాస్త్రతత్వాన్ని' రూపొందించారు. నిప్పునారాధించే జాతులకీ, నిప్పుని అధీనం చేసుకొన్న జాతులకీ భారతదేశంలో సమరం జరిగింది. తన చుట్టూ ఉన్న భౌతిక ప్రపంచాన్ని సమన్వయించుకోవడంలో విఫలమైనవారు భావవాదులుగా రూపొందారు. వీరు భౌతిక సామాజిక వాస్తవికతకు భిన్నమైన భావవాదంతో భౌతికవాదులకెదురు నిలుస్తూ వచ్చారు. నిప్పుని పదార్థంగా కనుగొన్న చార్వాకుల వారసులు భారతీయ ఆదిమ జాతుల వారే. అడవులు తగులబెట్టి పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనుల పరిణామం నుండి వ్యవసాయ సంస్కృతిని రూపొందించి నిప్పుని భౌతిక శక్తిగా వాడుకున్నారు. వేదాలు భారత దేశానికి వలస వచ్చిన రాజకీయ తెగలైన ఆర్యులు రూపొందించుకున్న భావజాలం. ఈ వేదాలు క్రీఎపూఎ 2000-750 సంహితలని అంటారు. ఋగ్వేదానికి, యజుర్వేదానికి, సామ వేదానికీ, అధర్వణ వేదానికీ, సంహితలున్నాయి. ఇవి ఒకరి నోటి నుండి ఒకరు కంఠస్థం చేశారు. అందుకే వీటిని శృతులు అన్నారు. వేదాలను సంహితులుగానే కాక బ్రాహ్మణాలుగా, అరణ్యకాలుగా కూడా విభజించారు. నాలుగు వేదాల్లో అతి పురాతనమైంది ఋగ్వేదం. ఋగ్వేద మంత్ర కర్తలలో విశ్వామిత్రుడు, వశిష్టుడు, భరద్వాజుడు, గౌతముడు ముఖ్యులు. వీరు క్రీఎపూ 1500 ప్రాంతం వారీగా గుర్తింపబడ్డారు. ఋగ్వేదం క్రీఎపూ 1520 ప్రాంతం నుండి క్రీఎపూ 1420 దాకా వివిధ ఋషుల చేత రాయబడుతూనే ఉంది. ఋగ్వేదంలో అగ్ని, వరుణుడు, సూర్యుడు, ఇంద్రుడు మొదలైన దేవతలను కొనియాడారు. నిజానికి చార్వాక వాదం, జైనవాదం, బౌద్ధవాదం, సాంఖ్య తత్వశాస్త్రం బోధించబడితే విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు భారతదేశంలో తాత్విక మూలాలు అర్థం అవుతాయి. దానివల్ల దేశంలో వైజ్ఞానిక, శాస్త్రీయ, సాంకేతిక జ్ఞానం పెరుగుతుంది. అయితే బిజెపి, ఆర్‌యస్‌యస్, విశ్వహిందూ పరిషత్‌ల భావజాలాలు చొప్పించాలని చూస్తున్నారు. ఇది దేశానికి మంచిది కాదు. భారత దేశం ఒక మతానికి సంబంధించినది కాదు. ఒక వర్ణాధిపత్యానికి లోబడదు. ఇది లౌకికవాద భావజాలంతో కూడినది. భారతదేశ భౌగోళిక పరిస్థితుల నుంచి అనేక ఉపఖండాల నుండి మన దేశానికి వలస వచ్చిన పాలకులు భిన్న మతాలను తీసుకు వచ్చారు. వైదికం, ఇస్లాం, క్రైస్తవం బయట నుండి వచ్చినవే. చార్వాకం, బౌద్ధం, జైనం, సాంఖ్యం దేశీయంగా పుట్టిన తత్వాలు, ధర్మాలు. అవి ఆ తరువాత మతాలుగా పిలువబడ్డాయి. అందుకే ఈనాడు భారతీయ తాత్విక బోధన ద్వారా విద్యార్థులను, పరిశోధకులను, రాజకీయవేత్తలను ప్రభావితం చేయాలంటే భారతీయ భౌతికవాద చింతన తప్పక జరగాలి. నీటిని కల్మషం చేసే కుంభమేళాలు భారతదేశ సంస్కృతి కాదు. ఇవి వ్యవసాయ సంస్కృతికి, పారిశ్రామిక విధానాలకు వ్యతిరిక్తమైనవి. మనిషిని మూఢ విశ్వాసాల్లోకి నెట్టి జ్ఞాన శూన్యం చేస్తాయి. తాత్విక జిజ్ఞాస నుండి కర్మకాండల్లోకి నెడతాయి. ఇవి పితృస్వామిక భావజాలంతో నడుస్తున్నాయి. ఇవి యువతను పక్కదారి పట్టిస్తున్నాయి. యువతను లైబ్రరీలకు, పరిశోధనలకు, రచనలకు, సృజనానికి, కళాసృష్టికి వెళ్లకుండా నిరోధిస్తున్నాయి. అందుకే, భారతదేశంలో నూతన సామాజిక తాత్విక విప్లవం నేటి అవసరం. ఆ దిశగా పయనిద్దాం.

# వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకే

చారిత్రాత్మక రైతు ఉద్యమం జరిగి మూడు సంవత్సరాలు దాటింది. 13 మాసాల పాటు ఢిల్లీ పరిసరాలు కేంద్రంగా దేశవ్యాప్తంగా జరిగిన పోరాటం ముగింపు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఎస్‌కెఎమ్ నాయకత్వానికి రాతపూర్వకంగా హామీ ఇచ్చింది. అప్రజాస్వామి కంగా తెచ్చిన మూడు చట్టాలు రద్దు చేస్తామని, సి2ం50 శాతం మద్దతు ధరలు చట్టం చేస్తామని, విద్యుత్ చట్ట సవరణ బిల్లు రైతు సంఘాలతో చర్చించి నిర్ణయిస్తామని, ఉద్యమం సందర్భంగా అసువులు బాసిన రైతు కుటుంబాలకు పరిహారం ఇస్తామని ఎస్‌కెఎమ్ నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చింది. చట్టాలను వెనక్కి తీసుకుంది. మిగతా హామీలను అమలు పరచకుండా మూడు చట్టాల రూపకర్తలతోను, ఆ విధానాల మద్దతుదారులతోనూ కమిటీని ఏర్పాటు చేసింది. వ్యవసాయ అనుబంధ రంగాలన్నిటిలో అదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగులను సలహాదారులుగా నియమించింది. మూడవసారి ఏర్పడిన మోడీ ప్రభుత్వం కొత్తగా మూడు పథకాలను ప్రకటించింది. ఈ మూడు పథకాల సారాంశం మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడమే ధ్యేయంగా ఉన్నాయి. వాస్తవానికి రద్దయిన చట్టాల కన్నా ఘోరంగా ఉన్నాయి. ఈ స్థితిలో ఎస్‌కెఎమ్ నాయకత్వం మరొక దీర్ఘకాల ఉద్యమానికి సన్నద్ధం అవుతున్నది. ఈ క్రమంలో రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 14న చర్చలకు సిద్ధమయింది. **డిజిటల్ అగ్రికల్చరల్ మిషన్:** డిజిటల్ రంగంలో విద్య, ఆరోగ్యం, ఆర్థిక, రిటైల్ రంగాలలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొంది. సాంప్రదాయ వ్యవసాయాన్ని సాంకేతిక వ్యవసాయంగా మార్చడం లక్ష్యంగా ప్రకటించింది. మన వ్యవసాయ రంగం ప్రపంచంలో పాడి, జ్యూట్ పప్పుధాన్యాలు ఉత్పత్తిలో మొదటి స్థానంలో, గోధుమ, వరి, వేరుశనగ, కూరగాయలు, పళ్ళు, పత్తి, చెరకు ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్నప్పటికీ%ళా%చిన్న కమతాల వల్ల సరిపడా ఆదాయం రావడంలేదని పేర్కొంది. వాతావరణ సస్యరక్షణ, సాగునీటి వ్యవస్థ, అధిక ఎరువుల వాడకం సమస్యలు ఎదుర్కొంటున్నదని డిజిటల్ టెక్నాలజీతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యం అవుతుందని పేర్కొంది. ప్రతి గ్రామంలో బకెటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని అందులో రైతులందరినీ గ్రూప్‌గా ఏర్పరచాలని చెప్పింది. మూడు సంవత్సరాలలో 11 కోట్ల కుటుంబాలను ఈ గ్రూపుల్లో చేర్చడమే లక్ష్యంగా పేర్కొంది. రైతులందరినీ ఒకే గొడుగు కిందకు చేరుస్తుంది. ఈ గొడుగులన్నీ కార్పొరేట్ కంపెనీల అజమాయిషీలోనే వుంటాయి. వ్యవసాయ కార్యకలాపాలన్నీ కంపెనీల అజమాయిషీలోనే నిర్వహించాల్సి వుంటుంది. పేద, మధ్య తరగతి రైతాంగం యావత్తూ కంపెనీలకు బంధీలైపోతారు. రైతులకు అగ్రి స్టాక్ కార్డులు ఇవ్వాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు, పంట రుణాలు, పశుపోషణ, భూమి సారాలు, వాతావరణ ఫోర్ కాస్ట్, భూమిలో తేమ శాతం, క్రిమి కీటకాల ప్రభావం, క్రాప్ కటింగ్ ఎక్స్‌పరిమెంట్స్ అన్నీ దీని ద్వారా నిర్వహించాలని పేర్కొన్నది. ట్రాక్టర్లు, డ్రోన్లు, హార్వెస్టర్లు తదితర అగ్రికల్చరల్ రోబోట్లను ప్రవేశపెట్టాలని పేర్కొంది. భూములన్నీ ఏకీకృతం చేయడం లక్ష్యంగా ఉంది. ఇవన్నీ కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే తప్ప వేరుగాదు. రెండు దశాబ్దాలకు పూర్వం కుప్పంలో ఇజ్రాయిల్ కంపెనీతో చేసిన ప్రయోగం తప్ప వేరు కాదు. **నేషనల్ కోపరేటివ్ పాలసీ:** రాష్ట్రాల జాబితాలో ఉన్న సహకార రంగాన్ని కేంద్రం పరిధిలోకి తీసుకున్నది. సహకార మంత్రిత్వ శాఖను ఏర్పరిచింది. జాతీయ సహకార పాలసీని ప్రకటించింది. గ్రామాలలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను బహుళ ప్రయోజన ప్రాథమిక సహకార సంఘాలుగా మారుస్తుంది. ఇప్పటివరకు స్వతంత్ర సహకార సంఘాలుగా పని చేస్తున్న పాల సహకార సంఘాలను, మత్స్య సహకార సంఘాలను వీటితో సంధానం చేస్తుంది. వీటిని ప్రతి పంచాయతీ పరిధిలోనూ ఏర్పాటు చేస్తుంది. ఈ సంఘాలు సామాజిక వ్యవసాయం, పాలు, చేపలు, పరపతి, గోడౌన్లు ఏర్పాటు, ధాన్య సేకరణ, ఎరువులు, విత్తనాలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ బంకులు, మందుల షాపులు ఏర్పాటు చేస్తాయి. కామన్ సర్వీస్ సెంటర్లు, మైక్రో ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పు తాయి. రోబోట్ యంత్రాలు, యంత్రాల హైరింగ్ సెంటర్లు, సోలార్ పరికరాలు ఏర్పాటు చేస్తాయి. ఈ సహకార సంఘాలలో వ్యవసాయం చేసే రైతులు, పాలు పోసే రైతులు, చేపలు పెంచే రైతులు సభ్యులుగా ఉన్నారు. సంఘంలో ఎంత షేరు ధనం ఉన్నా ఒక్కొక్కరికి ఒక్కొక్క ఓటు ఉంటుంది. నూతన చట్టం ప్రకారం ఈ సంఘాలలో ఈ మూడు రంగాలతో వ్యాపారం చేసేవారు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నడిపేవారు, పెట్టుబడులు పెట్టేవారు "ఎ" తరగతి సభ్యులుగా చేరవచ్చు. వీరు 20 శాతం షేరు ధనం కట్టవచ్చు. ఓటింగ్ హక్కు కూడా 20 శాతం ఓట్లు ఉంటాయి. వ్యవసాయం చేసే రైతుకు, పాలు పోసే రైతుకు, చేపలు పెంచే రైతుకు ఒక్కొక్కరికి ఒక్కొక్క ఓటు మాత్రమే ఉంటుంది. ఈ సొసైటీలన్నీ వ్యాపారుల, ప్రోసెసింగ్ యూనిట్ యజమానుల, పెట్టుబడిదారులు అయిన అదానీ, అంబానీ, బేయర్, డూపాండ్, మాన్‌సాంటో, ర్యాలీస్ వంటి వాటి వశం అవుతాయి. ఈ సొసైటీలన్నిటికీ వారి ప్రయోజనాలే ప్రధానం అవుతాయి. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండే ఆర్థిక సంస్థలన్నీ ఈ పథకానికి మద్దతుగా ఉంటాయి. ఇప్పటికే కంపెనీ యాక్ట్‌లోకి వెళ్ళిన విశాఖ డెయిరీ ఎలా నడుస్తున్నదో చూస్తూనే ఉన్నాం. బహుళ ప్రయోజన సహకార సంఘాలు ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వం సంస్థలకు అప్పగించింది. నాబార్డ్ ఐదేళ్లలో 70 వేల సంఘాలను ఏర్పాటు చేసి అగ్రి క్లినిక్స్, అగ్రి బిజినెస్ సెంటర్లుగా అభివృద్ధి చేయాలి. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు ఇప్పుడున్న డెయిరీలను 46 వేల సొసైటీలతో పాటు మరొక 56 వేల సొసైటీలను ఏర్పాటు చేయాలి. ప్రతి జిల్లాలో డెయిరీ ప్రాజెక్టును నెలకొల్పాలి. జాతీయ ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు 11,500 సొసైటీలు ఏర్పాటు చేయాలి. **నేషనల్ పాలసీ ఫ్రేమ్‌వర్క్ ఆఫ్ అగ్రికల్చరల్ మార్కెటింగ్:** ఏఎంసి చట్టానికి కేంద్రం 12 సవరణలు చేసింది. సవరణలన్నీ కార్పొరేట్ కంపెనీలకు, ఎగుమతిదారులకు, ప్రాసెసింగ్ కంపెనీల యజమానుల ప్రయోజనాల కోసం చేసినవే. గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలు, ప్రైవేట్ మార్కెట్లకు గుర్తింపు ఇచ్చింది. అన్ని మార్కెట్లకు ఈ ట్రేడింగ్ ప్లాట్‌ఫారాలు ఉండాలి. మార్కెట్ ఫీజులు, మార్కెట్ రుసుము, కమిషన్ చార్జీలు హేతుబద్ధం చేసింది. ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలకు రైతులు నేరుగా వెళితే ఫీజు మినహాయింపు. ఇతర రాష్ట్రాల నుండి ప్రాసెసింగ్‌కు తెచ్చిన సరుకులు ఫీజు మినహాయింపు. యార్డుల వెలుపల పండ్ల వ్యాపారాలు నిషేధించింది. దేశంలో ఉన్న 7057 రెగ్యులేటర్ మార్కెట్లను, 22 వేల గ్రామీణ అగ్రికల్చర్ మార్కెట్లను ఈనామ్ మార్కెట్లుగా మారుస్తుంది. ఏఎంసీల ద్వారానూ, ప్రైవేట్ మార్కెట్ల ద్వారానూ, ఎఫ్.పి.ఓలు, సొసైటీల ద్వారాను ముందస్తు అగ్రిమెంట్ల ద్వారా అమ్మకాలు, కొనుగోళ్ళు చేయవచ్చు. మద్దతు ధరలు గానీ, మద్దతు ధరలకు కొనుగోలు చేయడం గాని, ధరలు పడిపోతే ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా కొనుగోళ్లు ఉండవు. పైగా మద్దతు ధరల కోసం ప్రత్యేకంగా ఇన్సూరెన్స్ చేసుకోవచ్చని సలహా ఇచ్చింది. ఇప్పటికే ధరల స్థిరీకరణ విధానం ఎత్తివేసింది. అన్ని రాష్ట్రాలు ఈ విధానాలు అమలు పరచాలని చెప్పింది. 2003లో ఈనామ్ మార్కెట్ల చట్టం చేసింది. ఈనామ్ మార్కెట్ వల్ల ఏ ఒక్క పంటకు ఏ ఒక్క రైతూ ప్రయోజనం పొందిన సందర్భం లేదు. ఇప్పటికే 2 లక్షల టన్నుల సామర్థ్యం కలిగిన గోడౌన్లు అదానికి 30 సంవత్సరాలకు లీజుకు ఇచ్చింది. విజయవాడ నడిబొడ్డున ఉన్న సిడబ్ల్యుసి గోడౌన్ ప్రస్తుతం చందనా బ్రదర్స్ గోడౌన్‌గా ఉంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఎప్పుడూ ఇచ్చిన హామీ అమలుపరిచిన దాఖలాలు లేవు. 2014 ఎన్నికలలో సి2ం50 శాతం అమలు పరుస్తామని హామీ ఇచ్చింది. ఎన్నికల అనంతరం సాధ్యం కాదని సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. 2021లో ఎస్‌కెఎమ్ నాయకత్వానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీని అమలు పరచకుం డా ఎగవేసింది. విద్యుత్ చట్టాన్ని యథాతథంగా అమలు చేసేందుకు పూనుకున్నది. కార్పొరేట్ సంస్థలకు 16 లక్షల కోట్లు బకాయిలు రద్దు చేసిన ప్రభుత్వం రైతులకు రుణ మాఫీ చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బ తింటుందని కబుర్లు చెబుతున్నది. రద్దు చేసిన చట్టాల కన్నా ఘోరమైన పథకాలను నేడు ముందుకు తెచ్చింది. పైగా ఏప్రిల్ ఒకటి నుండి 4 కార్మిక కోడ్‌లను అమలు పరుస్తానని ప్రకటించింది. ఫిబ్రవరి 14న చర్చలు సజావుగా జరగాలన్నా, సి2ం50 మద్దతు ధరలు గ్యారెంటీ చట్టం చేయాలన్నా, రుణ మాఫీ చట్టం సాధించాల న్నా, రైతులకు వ్యవసాయ కార్మికులకు పెన్షన్ చట్టం రావాలన్నా పోరాటాన్ని తీవ్రం చేయాల్సి ఉంది.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై గురువారం అన్ని శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, అధికారులకు ప్రశంసా పత్రాలు అందించడానికి 23వ తేదీ వరకు జాభితా ఇవ్వాలని సూచించారు.వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ అతిథులు కూర్చోడానికి అనువుగా షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని, స్టేజ్ ఏర్పాట్లు, త్రాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాట్లను సంబంధిత శాఖ అధికారులు అంబేద్కర్ స్టేడియం లో పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లా ప్రగతి సందేశమును తయారు చేయాలని, స్టాళ్లను ఏర్పాటు చేయాలని అధకారులను ఆదేశించారు.

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో దేశభక్తి గీతాలపై నృత్య ప్రదర్శనలు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో ను, డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. మైదానంలో పారిశుధ్య.కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిపిఆర్వో శ్రీనివాస్, డీఈఓ రాజేందర్ మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఖాజా మొయినుద్దీన్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రదాయినిగా పనిచేస్తుంది. ఎన్నో ఆరోగ్య సమస్యలను ఇది నయం చేస్తుంది. వేప చెట్టుకు చెందిన అన్ని భాగాలు కూడా మనకు ఏదో ఒక విధంగా ఉపయోగపడతాయి. కనుకనే మన పెద్దలు అలా చెప్పారు. వేప చెట్టు ఆకులు, బెరడు, కాయలు, పుల్లలు, వేర్లు కూడా మనకు ఎంతగానో మేలు చేస్తాయి. వీటిని ఉపయోగించి పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. ఆయుర్వేద ప్రకారం వేప చెట్టులో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. వేప చెట్టును పలు రకాలుగా ఉపయోగించుకుంటే మనకు వ్యాధులు అన్న మాటే ఉండదు. వేప చెట్టు మనకు ఎలాంటి లాభాలను అందిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**మొటిమల సమస్యకు..:** ప్రస్తుత తరుణంలో చాలా మంది మొటిమల సమస్యతో బాధపడుతున్నారు. స్త్రీలే కాదు, పురుషులు కూడా ఈ సమస్యతో సతమతం అవుతున్నారు. అయితే వేప ఆకులు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. దురద నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. వేపాకులను కొన్ని తీసుకుని నీటిలో మరిగించి ఆ నీటితో ముఖాన్ని మసాజ్ చేసినట్లు కడగాలి. ఒక గంట సేపు అయ్యాక సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖంపై ఉండే దురద, వాపులు తగ్గుతాయి. ఎరుపుదనం తగ్గుతుంది. ముఖం కాంతి వంతంగా మారి మెరుస్తుంది. చర్మం మృదువుగా మారుతుంది. **గాయాలు, పుండ్లకు..:** వేపాకుల నీళ్లను ఉపయోగించడం వల్ల బ్లాక్ హెడ్స్ సమస్య నుంచి కూడా బయట పడవచ్చు. బ్లాక్ హెడ్స్‌ను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. అలాగే ముఖంపై ఉండే పిగ్మెంటేషన్ కూడా తగ్గుతుంది. శరీరంలో ఏ చోట అయినా సరే చర్మంపై వేడి కురుపులు వచ్చినా, గాయాలు అయినా వాటిని మానేలా



చేయడంలో వేపాకుల పేస్ట్ ఎంతగానో పనిచేస్తుంది. రోజూ దీన్ని రాస్తుంటే ఆయా సమస్యలు త్వరగా తగ్గుతాయి. అలాగే పుండ్లను తగ్గించడంలోనూ వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. వేపాకుల పేస్ట్‌ను రాసి కట్టు కడుతుంటే పుండ్లకు ఇన్‌ఫెక్షన్ అవకుండా ఉంటుంది. అలాగే పుండ్లు త్వరగా మానుతాయి. చర్మంపై ఉండే దద్దుర్లను కూడా వేపాకులు తగ్గిస్తాయి. చర్మం కందిపోయినా, దురదలు వచ్చి దద్దుర్లు ఏర్పడినా వేపాకుల పేస్ట్‌ను రాస్తుంటే ఉపశమనం లభిస్తుంది. ఇలా చర్మ సమస్యలకు వేపాకులు అద్భుతంగా పనిచేస్తాయి. **శిరోజాల ఆరోగ్యానికి..:** శరీరంలో ఎక్కడైనా ఇన్‌ఫెక్షన్‌లు ఉన్నా కూడా వేపాకుల పేస్ట్‌ను ఉపయోగించవచ్చు. వేపాకుల పేస్ట్‌ను తరచూ రాస్తుంటే ఎలాంటి ఇన్‌ఫెక్షన్ అయినా తగ్గుతుంది. తలలో ఉండే ఇన్‌ఫెక్షన్ సైతం తగ్గుముఖం పడుతుంది. దీంతో చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టులో ఉండే దురద తగ్గుతుంది. శిరోజాలు కాంతివంతంగా మారుతాయి. ఒత్తుగా, దృఢంగా పెరుగుతాయి. తరచూ వేపాకుల పేస్ట్‌ను హెయిర్ ప్యాక్‌లా కూడా వాడుకోవచ్చు. ఇందులో నిమ్మరసం లేదా పెరుగు కలిపితే ఇంకా ప్రభావవంతంగా పనిచేస్తుంది. శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే జుట్టు రాలడాన్ని కూడా వేపాకులు తగ్గిస్తాయి. వేపాకుల పేస్ట్‌లో నిమ్మరసం లేదా కొబ్బరినూనె కలిపి జుట్టుకు పట్టించాలి. కాసేపు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే చుండ్రు నుంచి ఉపశమనం లభిస్తుంది. జుట్టు రాలకుండా ఆపవచ్చు. శిరోజాలు పలుచబడడం తగ్గుతుంది. జుట్టు బలహీనంగా ఉంటే ఆ సమస్య నుంచి విముక్తి పొందవచ్చు. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా మారుతుంది. **దంతాలు, చిగుళ్లకు..:** వేపాకులతో ఇంట్లో పొగ వేస్తే దోమలు పారిపోతాయి. వేపాకుల మిశ్రమాన్ని ఇంట్లో స్ప్రే చేస్తున్నా కూడా దోమల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే వేప పుల్లలతో వారంలో కనీసం 2 సార్లు దంతాలను తోము కుంటే దంతాలు, చిగుళ్లు, నోరు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుం ది. అలాగే రోజూ ఉదయం పరగడుపునే వేపాకు చిగుళ్లను తింటుంటే గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా వేపాకులతో మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

కుమార్ రంజిత్ పటేల్ డాక్టర్ ఆర్ఎంపి రాజేందర్ ఆధ్వర్యంలో పలుగుల కుంట్లం రెండు గ్రామం లో పది మంది కి రూపాయి ఖర్చు లేకుంట కరీంనగర్ చల్మల ఆనందరావు హాస్పిటల్ కంటి ఆపరేషన్ ఉచిత ఫ్రీ బస్ రక్త పరీక్షలు కంటి అద్దాలు మెడిసిన్ బుధవారం రోజున డాక్టర్ రాజేందర్ ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించడం జరిగింది

# లిస్టుల్లో పేర్లు లేనివారికి బిగ్ రిలీఫ్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : తెలంగాణ వ్యాప్తంగా హడావుడి నెలకొంది. జనవరి 26న నాలుగు సంక్షేమ పథకాల అమలు నేపథ్యంలో గ్రామ, వార్డు సభలతో రాష్ట్రవ్యాప్తంగా సందడి వాతావరణం ఏర్పడింది. అయితే.. రైతు భరోసా, ఇందిరా ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను అధికారులు చదివి వినిపిస్తున్నారు. అయితే.. ప్రజాపాలన సమయంలో, కుల గణన సమయంలో ఇచ్చిన వివరాల ప్రకరమే జాబితాలు తయారు చేస్తామని చెప్పిన సర్కార్.. జాబితాల్లో మాత్రం అర్హులందరి పేర్లు ప్రకటించకపోవటంతో పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తమ పేర్లు ఎందుకు రాలేదని అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు. అయితే.. అర్హులైన వారి పేర్లు జాబితాల్లో రాకపోతే ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. మళ్లీ దరఖాస్తులు ఇస్తే పరిశీలిస్తామని అధికారులు చెప్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చివరి లబ్ధిదారుడికి కూడా సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఈ క్రమంలోనే.. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ అనేది నిరంతర ప్రక్రియ అని.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మరోసారి భరోసా ఇచ్చారు. ఐదేళ్ల పాటు ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకుంటామని.. పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే.. ప్రచారంలో ఉన్న జాబితా ఫైనల్ లిస్ట్ కాదని.. అవి కేవలం వెరిఫికేషన్ కోసం మాత్రమేనని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.ఇదే క్రమంలో.. బీఆర్ఎస్ అధ్యయన కమిటీపై ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో కేవలం 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చినట్టుగా మంత్రి గుర్తుచేశారు. కానీ.. తాము మాత్రం లక్షల్లో ఇవ్వబోతున్నట్లు వివరించారు.కొత్త రేషన్ కార్డుల జారీపై గ్రామాల్లో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టి.. ప్రజలకు వాస్తవాలు వివరించాలని ప్రజా ప్రతినిధులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. జనవరి 26 వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించనున్నట్టు తెలిపారు. తెలంగాణలోని అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందే వరకూ కొనసాగిస్తామని వెల్లడించారు. సామాజిక ఆర్థిక సర్వే, ప్రజా పాలన దరఖాస్తులు, కులగణనతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో గతంలో ఇచ్చిన దరఖాస్తుల ఆధారంగా రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.మరోవైపు.. కృష్ణా జలాలపై కూడా అబద్ధాలు చెబుతున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు.మనకు రావాల్సిన నీళ్లను.. బీఆర్ఎస్ ప్రభుత్వం వాళ్లకి అన్యాయంగా అప్పగించిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం

## త్వరలో గ్రేటర్‌లో కలవనున్న 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : హైదరాబాద్ మహా నగరం విశ్వ నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోని టాప్ సిటీల్లో హైదరా బాద్ కూడా ఒకటిగా నిలుస్తోంది. లండన్, న్యూయార్క్ వంటి ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ట్రైసిటీలు ఉండగా.. నగర విస్తరణలో భాగంగా ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని కూడా నిర్మిస్తున్నారు. దాదాపు 20 వేల ఎకరాల్లో ఈ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకోనుంది. ఇక నగర విస్తరణలో భాగంగా సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని పెంచాలని భావిస్తోంది. ఔటర్ రింగు రోడ్డు వరకూ జీహెచ్ఎంసీని విస్తరణపై దృష్టిపెట్టింది. 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లనను గ్రేటర్‌లో కలపాలని భావిస్తోంది. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటికే మున్సిపల్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు సమచారం. జీహెచ్ఎంసీ కాకుండా ఓఆర్ఆర్ లోపల 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ నగరంతో పోలిస్తే అభివృద్ధిలో ఇవి వెనుకబడ్డాయి. నగరం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ఓఆర్ఆర్ వరకూ ఒకేవిధంగా అభివృద్ధి చేసేందుకు వాటిని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది.

# అధికారులు మారాలి

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : రోడ్లు వెడల్పు నేపథ్యంలో అడ్డగోలుగా కూల్చివేతలకు అధికారులు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు ఎమ్మెల్యే దానం నాగేందర్. అధికారులు ఏకపక్షంగా కూల్చివేతలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాన్నారు. ఇలా చేస్తే రోజూవారి వ్యాపారాలు చేసుకునే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రోడ్డుపై వ్యాపారాలు పెట్టుకుని జీవితం సాగిస్తున్న వారి శాపనార్థాలు మంచిది కావన్నారు. అధికారులు మరోలా చేస్తున్నారని మనసులోని మాట బయటపెట్టారు. ఇలా కూల్చివేస్తే రోజువారీ వ్యాపారం చేసుకునేవాళ్ల పరిస్థితి ఏంటన్నారు. ఈ క్రమంలో కుమారి ఆంటీ విషయాన్ని గుర్తు చేశారు.అలాంటి పాలసీ గనుక తీసుకుంటే, తొలుత ఓల్డ్ సిటీ నుంచి మొదలు పెట్టాలన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇది రాజకీయానికి సంబంధించిన విషయమని, కేవలం పేద ప్రజల జీవితాల ప్రభావం చూపుతుందన్నారు. ప్రభుత్వ పరంగా ఎవరో ఒకరు బాధ్యత తీసుకోవాలి కాబట్టి, తాను మాట్లాడుతున్నానని చెప్పుకొచ్చారు.తామే సుప్రీం అనే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని, ఇది మంచిది కాదన్నారు. ప్రభుత్వ ఆలోచనను పరిగణనలోకి తీసుకుని పని చేయాలన్నారు. బాధ్యత అనేది ప్రజాప్రతినిధులకు ఉంటుందని, అందుకే ప్రజల ఆవేదనను బయటపెట్టినట్టు తెలిపారు.

# మంత్రి సీతక్క వ్యాఖ్యలతో పల్లెల్లో ఎన్నికల ఫీవర్

**ఏ నలుగురు ఉన్న చోట్ల ఎన్నికలపై చర్చ**

**స్థానిక సంస్థల ఎన్నికలపై ఊహాగానాలు**

**త్వరలో రాష్ట్రంలోని 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లోని సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు**

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : తెలంగాణలోని పల్లెల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల ఫీవర్ మొదలైంది. గ్రామాల్లో ఏ నలుగురు ఓ చోట గూమి కూడినా స్థానిక సంస్థల ఎన్నికల గురించే మాట్లాడుకుంటున్నారు. ఈసారి ఎవరు పోటీ చేస్తారు..? పోటీ చేసే ఫలానా మల్లయ్య లేదా ఎల్లయ్య గెలుస్తాడా..? ఓట్లు పడతాయా..? అని సీరియస్ డిస్కషన్ పెట్టుంటున్నారు. ఇక నోటిఫికేషన్ ఎప్పుడెప్పుడు వస్తుందా..? అని ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు సైతం ఎదురు చూస్తున్నారు. సర్పంచ్‌గా పోటీ చేయాలనుకుంటున్న వారు గ్రామాల్లోనే మకాం వేసి ప్రజల్ని మచ్చిక చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మంచి, చెడులతో ఏమాత్రం సంబంధం లేకుండా గ్రామాల్లో ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మమేకమవుతున్నారు. మరికొందరు ఒకడుగు ముందుకేసి ప్రత్యేకంగా మేనిఫెస్టో సైతం రిలీజ్ చేస్తున్నారు. తమను గెలిపిస్తే.. గ్రామాన్ని అభివృద్ధి పథకంలో తీసుకెళ్తామంటూ హామీలు ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్పంచ్ ఎన్నికలపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క కీలక అప్డేట్ ఇచ్చారు. గ్రామ పంచాయతీలకు వీలైనంత త్వరలో ఎన్నికలను నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. బీసీ రిజర్వేషన్ల ఖరారుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయగా.. ఇప్పటికే నివేదిక సిద్ధమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగించుకొని వచ్చాక ఆమోదం పొందుతుందని తెలిపారు. బుధవారం సెక్రటేరియట్‌లో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన మంత్రి.. సీఎం రేవంత్ వచ్చాక పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంటుందని అన్నారు. కాగా, మంత్రి ప్రకటనతో ఆశాశహుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఫిబ్రవరి చివరి వారంలో ఎన్నికలు ఉండే ఛాన్స్ ఉందని గత కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. దీంతో గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీలుగా పోటీ చేసే వారు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. తెలంగాణలో మొత్తం 540 మండలాల్లోని 12,966 గ్రామాల్లో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. 1,14,620 వార్డులకు రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలను నిర్వహించనుంది. అందుకు సంబంధించిన జాబితాను పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. క్రితంసారి 535 మండలాల్లోని 12,732 గ్రామాల్లో మ్నొత్తం 1,13,152 వార్డులకు ఎన్నికలు జరిగాయి. ఈసారి అదనంగా మరో 5 మండలాలు, 234 గ్రామాలు, 1,468 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిసింది. గతేడాది ఫిబ్రవరితో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియగా.. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారులు పాలనను సాగిస్తున్నారు.

# డిప్యూటీ సీఎం డిమాండ్ కు సీఎంతో చెక్

తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : టీడీపీ లోకేష్ డిప్యూటీ సీఎం చేయాలన్న స్లోగన్ బలంగా వినిపించింది. భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అయితే.. డిప్యూటీ సీఎం కాదు.. ఏకంగా ముఖ్యమంత్రి పదవికి లోకేష్ అర్హుడు అంటూ సంచలన ఆరోపణలు చేశారు. అది కూడా సీఎం చంద్రబాబు ఎదుట అలా అనడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు ఈరోజు తెలుగుదేశం పార్టీ ప్రత్యేక ప్రకటన ఇవ్వాల్సి వచ్చింది. ఇకముందు ఇలాంటి ప్రకటనలు వద్దు అంటూ పార్టీ శ్రేణులకు ఆదేశాలు ఇచ్చే దాకా పరిస్థితి వచ్చింది. తొలుత మహాసేన రాజేష్ ఈ తేనె తుట్టను కదిపారు. డిప్యూటీ సీఎం పోస్టుకు లోకేష్ అర్హుడు అంటూ వ్యాఖ్యానించారు. అవి క్రమేపీ విస్తరించాయి. రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డి, బుద్దా వెంకన్న, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పిఠాపురం వర్మ తదితరులు లోకేష్ ను డిప్యూటీ సీఎం పదవికి ఎంపిక చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. చివరకు అనంతపురంలో సీఎం చంద్రబాబు ఎదుటే సీనియర్ నేత కాల్వ శ్రీనివాసులు సైతం డిమాండ్ చేయడం విశేషం. అయితే ఉన్నట్టుండి టిడిపి హై కమాండ్ దీనిపై స్పందించి ప్రచారానికి బ్రేక్ చేసింది. అయితే తెలుగుదేశం పార్టీ ఈ విషయంలో ఎందుకు వెనక్కి తగ్గింది అన్నది ఇప్పుడు చర్చ.రాష్ట్రంలో మూడు పార్టీలు ఉమ్మడిగా ముందుకు వెళుతున్నాయి. కూటమి దశాబ్ద కాలం పాటు కొనసాగాలని భావిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో కూటమి కట్టక ముందే ఒక ఒప్పందానికి వచ్చాయి. కూటమి అధికారంలోకి వస్తే చంద్రబాబు సీఎం కావాలని, పవన్ కళ్యాణ్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలని, మిగతా నేతలకు ఇతర పదవులు పంపకాలు చేసుకోవాలని అప్పట్లో నిర్ణయించారు. పవన్ కళ్యాణ్ కు ఏకైక డిప్యూటీ సీఎం హోదా ఇస్తేనే గౌరవం అని అంతా ఏకాభిప్రాయానికి వచ్చారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు కాకమునుపే లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలన్న డిమాండ్ తెరపైకి రావడం విశేషం. కేవలం లోకేష్ టీం గా భావించే నేతలే ఈ తరహా వ్యాఖ్యానాలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.వాస్తవానికి తెలుగుదేశం పార్టీలో ఇప్పుడు సుప్రీం లోకేష్ ఎవరు అంగీకరించినా.. అంగీకరించక పోయినా ఇది వాస్తవం. అయితే తెలుగుదేశం పార్టీ పరంగా లోకేష్ ముందంజలో ఉండాలని కోరుకోవడం తప్పులేదు. పైగా నామినేటెడ్ పదవుల పంపకాలు జరుగుతున్న ఇటువంటి సమయంలో.. లోకేష్ ప్రాపకం కోసం ఇలా మాట్లాడిన నేతలు ఉన్నారు. కానీ ఒకేసారి ఒక వ్యూహం ప్రకారం నేతలంతా లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలని కోరడం మాత్రం.. తెర వెనుక ఏదో జరుగుతోందన్న అనుమానాలు పెరిగాయి. సాధారణంగా టిడిపి అనుకూల మీడియా స్ట్రాటజీ ఒకలా ఉంటుంది. ఇప్పుడు డిప్యూటీ సీఎం చేయాలన్న ప్రతిపాదన కూడా అనుకూల మీడియా నుంచి వచ్చింది. సానుకూలత వస్తే ఒకలా.. లేకుంటే మరోలా వెళ్లడం టిడిపి స్ట్రాటజీ కూడా. లోకేష్ కు డిప్యూటీ సీఎం హోదా విషయంలో కూడా అదే జరిగి ఉంటుందన్న అనుమానాలు ఉన్నాయి.అయితే లోకేష్ ను డిప్యూటీ సీఎం చేయాలన్న ప్రచారంపై వ్యతిరేకత ఎక్కడి నుంచి వచ్చింది అన్నది ప్రశ్న. ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరు. లోకేష్ తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. మంగళగిరిలో భారీ మెజారిటీతో గెలిచారు. మంత్రిగా కూడా మంచి మార్కులు పడ్డాయి. ఆయన విషయంలో ఎవరికీ అభ్యంతరాలు ఉంటాయి. జనసేన తో పాటు పవన్ కళ్యాణ్ కు మాత్రమే ఉంటాయి అన్నది ఒక అనుమానం. వాస్తవానికి డిప్యూటీ సీఎం అనేది గౌరవం మాత్రమే. టిడిపి హయాంలో ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉండేవారు. వైసిపి హయాంలో అయితే ఏకంగా ఐదుగురిని నియమించారు. వాస్తవానికి పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం అయిన తర్వాతే ఆ పదవికి ఎంతో కొంత గౌరవం పెరిగింది. చంద్రబాబు తర్వాత అంతటి ఇమేజ్ పొందగలుగుతున్నారు పవన్. అందుకే ఆ గౌరవం కోసం పరితపిస్తున్నారు తెలుగుదేశం నేతలు. అయితే ఇన్ని రోజులు సైలెంట్ గా ఉన్న పవన్.. తిరుపతి నేత కిరణ్ రాయల్ తో కౌంటర్ ఇప్పించినట్లు ప్రచారం నడుస్తోంది. లోకేష్ డిప్యూటీ సీఎం కావాలని టిడిపి నేతలు ఎలా కోరుకుంటున్నారో.. అలాగే జనసేన నాయకులు కూడా పవన్ కళ్యాణ్ సీఎం కావాలని కోరుకుంటున్నారని కిరణ్ రాయల్ చేసిన కామెంట్స్ సంచలనం రేపాయి. అయితే కిరణ్ రాయల్ ప్రకటన నేపథ్యంలోనే తెలుగుదేశం పార్టీ.. లోకేష్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలన్న ప్రకటనలను మానుకోవాలని సూచించడం విశేషం. ఈ విషయంలో టిడిపి ఎలా వెనక్కి తగ్గడం వెనుక పవన్ ప్లాన్ సక్సెస్ అయినట్లు ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.




( **పెండ్యాల రామ్ కుమార్, మంథని** ): హెూమీ జహంగీర్ భాభా 1909 అక్టోబరు 30 బొంబాయి లో ఒక సంపన్న పార్సీ కుటుంబంలో జన్మించారు. బాబా భారతీయ కేంద్రక భౌతిక శాస్త్రవేత్త, వ్యవస్థాపక డైరక్టరు, టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటాల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్) లో భౌతిక శాస్త్ర అధ్యాపకునిగా పనిచేసాడు.అతనిని "భారత అణు కార్యక్రమానికి పితామహుడు" అని పిలుస్తారు. అతను భాభా అటామిక్ ఎనర్జీ ఎస్టాబ్లిష్మెంట్, ట్రోంబే (ఏఈఈటి) కు వ్యవస్థాపక డైరెక్టర్. అతని గౌరవార్థం ఆ సంస్థకు భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ అని పేరు పెట్టారు. భారత అభివృద్ధికి మూలస్తంభాలుగా ఉన్న టీఐఎఫ్ఆర్, ఏఈఈటి అణ్వాయుధాల సంస్థలకు అతను డైరెక్టర్‌గా పర్యవేక్షించాడు. అతనికి ఆడమ్స్ ప్రైజ్ (1942), పద్మభూషణ (1954) పురస్కారాలు లభించాయి. 1951, 1953%–%1956లలో అతను భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతికి నామినేట్ చేయబడ్డాడు. భాభా సాధారణంగా భారత అణుశక్తికి పితామహుడిగా గుర్తించబడ్డాడు. అంతేకాకుండా, యురేనియం నిల్వల కంటే దేశంలోని విస్తారంగా లభ్యమవుతున్న థోరియం నిల్వల నుండి శక్తిని వెలికి తీయడంపై దృష్టి సారించే వ్యూహాన్ని రూపొందించిన ఘనత ఆయనకు ఉంది. ఈ థోరియం కేంద్రీకృత వ్యూహం ప్రపంచంలోని అన్ని దేశాల కంటే భిన్నంగా ఉంది. ఈ వ్యూహాత్మక లక్ష్యాన్ని సాధించడానికి భాభా ప్రతిపాదించిన విధానం భారతదేశం యొక్క మూడు దశల అణు విద్యుత్ కార్యక్రమంగా మారింది.1966 జనవరి 24 న మోంట్ బ్లాంక్ సమీపంలో ఎయిర్ ఇండియా ఫ్లైట్ 101 కూలిపోవడంతో హెూమి జె. భాభా మరణించాడు.

రూ.11,444 కోట్లు కేటాయించామని, తద్వారా ప్రైవేటీకరణ ఆగుతుందని చెబుతున్నాయి. అయితే వీఆర్ఎస్ పథకాన్ని అమలు చేయడంపై పలు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే దాదాపు ఏడేళ్లుగా పోస్టులు భర్తీ కాక దాదాపు ఏడు నుంచి ఎనిమిది వేల ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది డిసెంబర్ నాటికి మరో 1,218 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందుతున్నారు. దీంతో ఆ 1,218 పోస్టులు ఖాళీ కానున్నాయి. 2018 నుంచి ఇప్పటి వరకు పోస్టుల భర్తీ జరగలేదు. దీంతో 2018 నాటికి ఉద్యోగుల దాదాపుగా 16,000 ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 12,332కి తగ్గింది. వీఆర్ఎస్ వల్ల ఆ సంఖ్య మరింత తగ్గే అవకాశం ఉంది.2026 జనవరి తరువాత కూడా సర్వీసు ఉన్న ఉద్యోగులకు వీఆర్ఎస్ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈనెల 15న ప్రారంభమైన వీఆర్ఎస్‌కు దాఖలు చేసే ప్రక్రియ ఈనెల 31 వరకు కొనసాగనుంది. ఇప్పటి వరకు 12,332 మంది ఉద్యోగుల్లో 2,950 ఎగ్జిక్యూటివ్, 9,382 మంది నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో గత నాలుగు రోజుల్లో 460 మంది వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకున్నారు. వీరిలో 208 మంది ఎగ్జిక్యూటివ్, 252 మంది నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ఉన్నారు. ఈ వీఆర్ఎస్ పథకానికి రూ.500 కోట్లను కేంద్ర ప్రభుత్వం ప్రటించిందని వైజాగ్ స్టీల్ యాజమాన్యం చెబుతోంది.ఈ వీఆర్ఎస్ పథకంతో ఉద్యోగుల తగ్గుదలకు కారణం అవుతోంది. ఇప్పటికే భర్తీకాని భారీస్తాయిలో ఖాళీలు, మరోవైపు కాంట్రాక్ట్ ఉద్యోగులు రెన్యువల్ చేయకపోవడంతో ఉద్యోగుల కొరత ఏర్పడుతోంది. ఇప్పటికే 4,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల్లో 800 మందికి రెన్యువల్ చేయలేదు. దీంతో వారు పనిలో లేరు. ఇలా సిబ్బంది కొరత ఏర్పడితే స్టీల్ ఉత్పత్తిపై ప్రభావం పడుతోంది. ప్రస్తుతం రెండు ఫర్నేస్‌ల ద్వారా మాత్రమే స్టీల్ ఉత్పత్తి చేస్తోన్నారు. మూడో ఫర్నేస్ ఆగష్టు నాటికి అందుబాటులోకి వస్తోందని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ చెబుతున్నారు.అయితే మూడు ఫర్నేసులు ఉత్పత్తిలో పాల్గొనాలంటే, ఎక్కువ మంది ఉద్యోగులు, సిబ్బంది అవసరం



అవుతారు. ప్రస్తుతం రోజుకు రెండు ఫర్నేసులు 15 వేల టన్నుల స్టీల్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. వాస్తవానికి రెండు ఫర్నేసులు సామర్థ్యం రోజుకు 14 వేల టన్నుల స్టీల్ ఉత్పత్తి మాత్రమే. కానీ ఉద్యోగులు, కార్మికులు కష్టంతో అధనంగా మరో 1,000 టన్నుల స్టీల్ ఉత్పత్తి జరుగుతోందని కార్మిక సంఘ నేత ప్రసాద్ తెలిపారు.లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, ఎల్‌టీఏలు నిలిపివేయడంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు అధికారులకు ఆరు శాతం పెర్క్స్ తొలగించగా, కార్మికులకు హెచ్‌ఆర్‌ఏ నిలిపివేశారు. ఉక్కు క్వార్టర్ల నివాసులకు విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఇంత ఆర్థిక భార వేసినప్పటికీ జీతమైనా సరిగా వస్తుందా? అంటే అదీ లేదు. గత నాలుగు నెలలుగా యాజమాన్యం ఉద్యోగులకు 250 శాతం జీతం పెండింగ్‌లో పెట్టింది. పీఎఫ్ ట్రస్ట్, ఎస్ఏబీఎఫ్ ట్రస్ట్, త్రిఫ్ట్ సొసైటీలకు సుమారు రూ.1,000 కోట్లు బకాయిలు పడింది.మరోవైపు ఈ ఏడాది నుంచి రిటైర్ అయిన ఉద్యోగులకు చెల్లించాల్సిన లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సక్రమంగా చెల్లించటం లేదు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల్లో భయం, అభద్రతాభావం పెరిగింది. దీంతో వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకున్నవారి సంఖ్య పెరుగుతోంది. అయితే మొదటి రెండు రోజులు దాఖలు చేసుకున్న వారి సంఖ్యతో పోల్చితే, పునరుద్ధరణ ప్యాకేజీ రూ.11,444 కోట్లు ప్రకటించిన తరువాత కొద్దిమేర తగ్గింది. అంతేతప్ప వీఆర్ఎస్‌కు దాఖలు చేసుకునేవారు మాత్రం ఆగడం లేదు. దీంతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.మరోవైపు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.11,444 కోట్లను కూడా ఎలా ఖర్చు చేస్తారనేదానిపై ఉద్యోగుల్లో, కార్మికుల్లో అనేక సందేహాలు ఉన్నాయి. ఇప్పటికే ఎన్ఎండీసీకి 1,500 ఎకరాలను కుదవపెట్టడంతో వచ్చిన సుమారు రూ.2,250 కోట్లు, స్టీల్‌ప్లాంట్ భూమి అమ్మగా వచ్చిన రూ.260 కోట్లను యాజమాన్యం ఏం చేసిందో, ఎలా ఖర్చు చేసిందో అర్థం కావటం లేదని కార్మిక సంఘం నేతలు పేర్కొంటున్నారు. ఈ రూ.11,444 కోట్లు కూడా అలాగే దేనికిపడితే దానికి ఖర్చు చేస్తే, దానివల్ల స్టీల్‌ప్లాంట్‌కు ఉపయోగమేమీ ఉండదని అభిప్రాయ పడుతోన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.11,444 కోట్లు ఉపసమనం మాత్రమేనని, అంతేతప్ప ఇది పరిష్కారం కాదని సీఐటీయూ నేత సీహెచ్ నర్సింగరావు పేర్కొన్నారు. తాము మొదటి నుంచి వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేస్తోన్నామని తెలిపారు. ఆ రెండు జరగకుండా ఇంకా ఏదీ చేసినా అది శాశ్వత పరిష్కారం కాదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ రెండు అంశాలపై మౌనం దాల్చుతున్నాయి. పైగా ఉద్యోగుల కొరత సృష్టించేందుకు వీఆర్ఎస్ పెట్టారని, వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించాలనుకుంటే వీఆర్ఎస్‌ను ఎందుకు కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు.

# భార్యను చంపి... కుక్కర్ లో ఉడికించి... పొడి చేసి...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : తెలంగాణలో దారుణం చోటుచేసుకుంది. భార్యను చంపి మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా చేసి కుక్కర్ లో ఉడికించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ లో ఈ దారుణం జరిగింది. ఈ నెల 18న తన భార్య వెంకట మాధవి కనిపించడం లేదని భర్త గురుమూర్తి...భార్య తల్లిదండ్రులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో పోలీసులకు షాకింగ్ విషయాలు తెలిశాయి. భార్యాభర్తలు గురుమూర్తి, వెంకట మాధవి మధ్య గత కొన్ని రోజులుగా మనస్పర్థలు ఉన్నాయని, తరచూ గొడవపడుతుండేవారని పోలీసులకు తెలిపింది. భార్యను చంపిన గురుమూర్తి.. ఆ తర్వాత తనకేం తెలియనట్టు వ్యవహరించాడు. ఎవరికీ అనుమానం రాకుండా అమాయక చక్రవర్తిలా నటించాడు. అయితే రోజులు గడిచినా మాధవి నుంచి ఎలాంటి ఫోన్‌కాల్ రాకపోవడంతో కన్నవాళ్లకు అనుమానం వచ్చింది. తమ బిడ్డ కనిపించడం లేదంటూ ఈనెల 13న మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారుదీంతో భర్త గురుమూర్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో గురుమూర్తి అసలు విషయం చెప్పాడు.తన భార్యను తానే హత్య చేశానని గురుమూర్తి ఒప్పుకున్నాడు. భార్య మృతదేహాన్ని ముక్క ముక్కలుగా చేసి కుక్కర్ ఉడికించానని చెప్పాడు. అనంతరం ఆ ముక్కలను జిల్లెలగూడ చెరువులో పడేసినట్టు చెప్పాడు. గురుమూర్తి చెప్పిన విషయాలపై పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. మృతదేహం ఆనవాళ్ల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. గురుమూర్తి గతంలో ఆర్మీలో పనిచేసి రిటైరైనట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం కంచన్‌బాగ్‌లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. తూప్రాన్‌పేట్‌లోని దండుపల్లిలో గురుమూర్తి కుటుంబంతో నివశిస్తు?న్నాడు. వెంకట మాధవి మిస్సింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.ప్రకాశం జిల్లా జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి వృత్తి రీత్యా డీఆర్డీవో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తూ.. జిల్లెల్లగూడలోని న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలో భార్య వెంకట మాధవి(35)తో కలిసి జీవిస్తున్నాడు. వీరి సంసారంలో అనుమానం తలెత్తింది. దీంతో గురుమూర్తి తన భార్య వెంకట మాధవిని అనుమానించేవాడు. ఈ విషయమై ఇరువురి మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ చెలరేగింది. దీంతో ఆగ్రహానికి లోనైనా గురుమూర్తి భార్యను

## అనుమానమే... పెనుభూతమై

అత్యంత దారుణంగా హత్య చేశాడు. అనంతరం భార్య మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోశాడు. కమర్షియల్ సిలిండర్ తెచ్చి ముక్కలను ఉడకబెట్టాడు. అనంతరం కొన్ని ముక్కలను ఎండబెట్టి పొడిగా మార్చాడు. భార్యను చంపడానికి ముందు ట్రయల్ కోసం ఓ కుక్కను చంపి ముక్కలుగా నరికి ఉడకబెట్టాడు. ఇదే విషయాన్ని విచారణలో అంగీకరించాడన్నారు పోలీసులు.గురుమూర్తి శాడిజం కన్నబిడ్డలతో పాటు బంధువుల్ని నివ్వెరపోయేలా చేసింది. కేవలం అనుమానంతోనే భార్యను కడతేర్చాడా? ఇంకేవైనా కారణాలు ఉన్నాయా? మర్డర్ ఎపిసోడ్‌లో గురుమూర్తికి ఎవరైనా సహకరించారా అన్న కోణంలో పోలీసులు ఆరాతీస్తున్నారుమృతదేహం పొడిని బకెట్‌లో తీసుకువెళ్లి జిల్లెలగూడ చెరువులో కలిపేశాడు.వెంకట మాధవి మృతదేహానికి సంబంధించి ఆనవాళ్ల కోసం పోలీసులు చెరువులో గాలిస్తున్నారు. బుడిద కావడంతో ఎలాంటి ఆనవాళ్లు దొరకడంలేదని తెలుస్తోంది. ఈ ఘటన నగరంలో తీవ్ర కలకంల రేపుతోంది

# మరణంలేని మహావీరుడు సుభాష్ చంద్రబోస్

**– నోబెల్ పాఠశాల ప్రిన్సిపల్ ప్రణీత**



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : స్వాతంత్ర పోరాటంలో మరణంలేని మహావీరుడు సుభాష్ చంద్రబోస్ అని నోబెల్ పాఠశాల ప్రిన్సిపల్ ప్రణీత అన్నారు. గురువారం మండలంలోని పెద్దకల్వల గ్రామ నోబెల్ పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని పురస్కరించుకొని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణీత మాట్లాడుతూ మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి..మీకు నేను దేశాన్ని ఇస్తానంటూ నిద్రావస్థలో ఉన్న భరతజాతిని బ్రిటీష్ సేనలను ఎదురించేలా ఉసిగొల్పిన ధీశాలి చంద్రబోస్ అని తెలిపారు. ఆయన చూపిన పోరాట పటిమ బ్రిటీష్ రాజుల్లో వణుకు పుట్టించిందని, ఆయన తెగువ దేశానికి స్వాత్రంత్ర్యం రావడానికి దోహదపడిందని వివరించారు. దేశంకోసం అనేకమంది దేశభక్తులు తమ ప్రాణాలకు తృణప్రాయంగా వదిలారని, వారి త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతత్ర్యాన్ని ఉగ్రవాదుల నుండి, జాతి వ్యతిరేకుల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ విద్యార్థిపై ఉందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి, భగత్ సింగ్, స్వామీ వివేకానంద, గాంధీ, నెహ్రూ తదితరుల వేశధారణలతో అలరించారు. భారతదేశం ఆకారంలో విద్యార్థులు రూపొందించిన మానవహారం చూపరులను ఆకట్టుకుంది. ఈ




## నేతాజీ ఆశయాలను కొనసాగిద్దాం



పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను కొనసాగిద్ధామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్నీ యువతకు పిలుపునిచ్చారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ బోస్ 128వ జయంతోత్సవా న్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించా రు. ఈసందర్భంగా సురేందర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో గాంధీ మొదలుకొని పలువురు శాంతియుత పోరాటాలు చేస్తుంటే అందుకు భిన్నంగా సాయుధ పోరాటాల ద్వారానే స్వాతంత్ర్యం సిద్ధిస్తుందని ఆజాద్ హింద్ ఫౌజ్ అనే ప్రయివేట్ సైన్యాన్ని ఏర్పాటు చేసి ఆంగ్లేయులను గడగడలాడించిన మహా స్వాతంత్ర్య పోరాట యోధులు సుభాష్ చంద్రబోస్ అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో గద్దల వినయ్ కుమార్, తూముల శ్రీనివాస్, మంద భాస్కర్ యాదవ్, బొడ్డుపల్లి రాంమూర్తి, కల్లేపల్లి రవి, తాల్లపల్లి అంజయ్య, శ్రీనివాస్, బొంకూరి భూమయ్య, పల్లే రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ లో ఇంటి దొంగలు

మెదక్, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : సమాజానికి ఉపయోగపడే ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. కొంచెం అవకాశమున్నా అక్రమాలకు పాల్పడుతున్నారు. దొరికనంతా దోచుకుంటున్నారు. పేద, ధనిక అని తేడా లేకుండా వసూళ్ల పర్వం పడుతున్నారు. యువతకు రోల్ మోడల్ గా ఉండాల్సిన ప్రభుత్వ అధికారులు డబ్బుల కోసం దిగజారి ప్రవర్తిస్తున్నారు.తాజాగా ఎస్సారెస్పీ రెవిన్యూ అధికారులు టేకు దొంగలుగా మారారు. ఎలాంటి అనుమతి లేకుండా టేకు చెట్లను నరికివేస్తున్నారు. ఎస్సారెస్పీ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో ఎలాంటి గుట్టు చప్పుడు లేకుండా టేకు చెట్లను నరికి దొంగలిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. రక్షించాల్సిన అధికారులు భక్షించడమేంటని పలువురు నిలదీస్తున్నారు. కార్యాలయం లోపల టేకు చెట్లను నరికి దొంగలించి గదిలో భద్రపరిచారు. అంతేగాకుండా మొదలు భాగం కనబడకుండా మోరం కప్పే ప్రయత్న చేస్తున్నారు.అయితే.. మీడియా ప్రతినిధులను చూడగానే స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్ అయిన అజయ్ కుమార్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు. తనకు ఈ టేకు చెట్ల దొంగతనానికి ఎలాంటి సంబంధం లేదని బుకాయింపు చర్యలకు పాల్పడ్డాడు. ఫారెస్ట్ అధికారులు కార్యాలయానికి చేరుకుని.. కార్యాలయం తలుపులు బద్దలు గొట్టి టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 15 టేకు దుంగలను గుర్తించి నెంబరింగ్ వేసి పంచనామా చేశారు. అక్రమాలకు పాల్పడిన ఈ రెవిన్యూ అధికారులపై ఫారెస్ట్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.నిజాయితీ ఉండాల్సిన ప్రభుత్వ అధికారులు ఇలా అవినీతికి పాల్పడడం పట్ల సోషల్ మీడియాలో నెటిజన్లు నిలదీస్తున్నారు. ఇలాంటి అవినీతి పనులకు పాల్పడే అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఇప్పటికైనా అవినీతి పనులకు పాల్పడే అధికారులు బుద్ధి తెచ్చుకోవాలని తిట్టిపోస్తున్నారు

## బిజెపి ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు

మంథని, యదార్థవాది ప్రతినిధి, జనవరి 23 : మంథని పట్టణ బిజెపి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నాకు రక్తం ఇవ్వండి మీకు స్వాతంత్ర్యం ఇస్తా అంటూ భారత యువతను స్వాతంత్ర్య సాయుధ ఉద్యమానికి చైతన్యపరిచి ఆంగ్లేయుల గుండెల్లో గుబులు రేకెత్తించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలను వీరోచిత ఘట్టాలను ఈనాటి భారత యువత స్ఫూర్తిగా తీసుకొవాలన్నారు. ఈ దేశ స్వాతంత్రంలో గాని రక్షణలో గాని అభివృద్ధిలో గాని తన వంతు కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షులు సబ్బాని సంతోష్,ఉపాధ్యక్షులు దాసరి శ్రావణ్ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, నాయకులు మురళీకృష్ణ, షరుపుద్దీన్, వేల్పుల సత్యం, పార్వతి విష్ణు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

యదార్థవాది తెలుగు దినపత్రిక



# సినిమా

# 29న ఓటీటీలోకి 'పుష్ప 2'




అల్లు అర్జున్, రష్మిక మందన్నా జంటగా నటించిన చిత్రం 'పుష్ప 2'. ఈనెలాఖరులో 29 లేదా, 31న ఓటీటీ నెట్‌ఫ్లిక్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే ఈ చిత్రం బ్లాక్‌బస్టర్‌గా నిలిచి రూ.1850 కోట్ల గ్రాస్ కలెక్షన్ మార్క్‌ను దాటేసింది. బాహుబలి తర్వాత అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా నిలిచింది. ఈ మేరకు నిర్మాతలు అధికారికంగా పోస్టర్ కూడా విడుదల చేశారు. ఈ సినిమా విడుదలైన 56 రోజుల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుందని మేకర్లు గతంలోనే ప్రకటించారు. నెట్‌ఫ్లిక్స్ రూ.200 కోట్లతో ఇప్పటికే డిజిటల్ హక్కులను కైవసం చేసుకుంది. రీలోడెడ్ వర్షన్ 3.40 గంటల నిడివి ఉంది. ఓటీటీలో ఈ కొత్త వర్షన్‌ను విడుదల చేయనున్నారు. కేవలం 30 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్లు గ్రాస్ పైగా కనెక్షన్లు దాటేసింది. ఆపై బాహుబలి 2 రికార్డును దాటేసింది. కేవలం హిందీలో రూ.800 కోట్ల నెట్ వసూళ్లు సాధించిన ఏకైక సినిమా రికార్డు క్రియేట్ చేసింది. బాలీవుడ్ రికార్డును సైతం దాటేసింది. సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం పుష్ప చిత్రానికి సీక్వెల్‌గా గతేడాది డిసెంబర్ 5న విడుదలైంది. ఈ సినిమాలో ఫాహద్ ఫాజిల్, రావు రమేష్, జగపతిబాబు, సునీల్, అనసూయ, జగదీశ్ నటించారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.

# చిరు నాగ్ గురించి అనిల్ రావిపూడి ఏమన్నారంటే



వెంకటేష్, ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రలలో నటించిన చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'.ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా, దిల్ రాజు, శిరీష్ సంయుక్తంగా నిర్మించారు. ఈ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి టాక్‌తో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది.ఈ సినిమా ఇప్పటి వరకు రూ. 200 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించి, హౌస్‌ఫుల్ కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. సంక్రాంతి పండగకు కుటుంబ కథా చిత్రాలంటే ప్రత్యేకమైన ఆదరణ ఉంటుంది. ఈ చిత్రాన్ని కుటుంబ ప్రేక్షకులు బాగా ఆదరించారు. తెలుగు సినిమా పరిశ్రమలో పది సంవత్సరాల కెరీర్‌ను పూర్తి చేసిన అనిల్ రావిపూడి విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు.మీ సినిమాల్లో కామెడీని జబర్దస్త్ స్కిట్స్‌తో పోల్చడంపై మీ అభిప్రాయం? అనే ప్రశ్నకు ఆయన స్పందిస్తూ నిజం చెప్పాలంటే ఇటువంటి కామెంట్స్‌కు నేను చాలా సార్లు వినయంగా ఎదురయ్యాను. నా ప్రతి సినిమా ప్రేక్షకులను మెప్పిస్తోంది. ఎవరో కొందరు చేస్తున్న విమర్శలను నేను పెద్దగా పట్టించుకోను. నా లక్ష్యం ప్రేక్షకులను నువ్వులాటతో అలరించడం మాత్రమే" అని స్పష్టంగా చెప్పారు.అనిల్ తన కెరీర్‌లో నిరాశ ఎదురుకాలేదని, ప్రతి సినిమా ద్వారా ప్రేక్షకులు తనను ఆదరిస్తున్నారని అన్నారు."ప్రేక్షకుల ప్రేమ వల్ల నా జీవితంలో ప్రతి రోజు సంతోషకరమైనదే. నేను ఏ జానర్‌లో సినిమా చేసినా వాళ్లు ఆదరిస్తున్నారు.ఇదే నా విజయం" అని అనిల్ తెలిపారు."నా కెరీర్ 'పటాస్'తో మొదలైంది. ఇప్పుడు వచ్చే ప్రతి సినిమా నా జీవితానికి బోనస్‌లాంటిది. చిరంజీవితో ఒక మంచి ఎంటర్‌టైనర్ సినిమా చేయాలన్న కోరిక ఉంది. అలాగే నాగార్జునతో 'హలో బ్రదర్' తరహా ఎంటర్‌టైనర్‌ను డైరెక్ట్ చేయాలని కలగంటున్నా" అని వెల్లడించారు.'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో అనిల్ మరో విజయవంతమైన హిట్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. దర్శకుడిగా ఆయన అందించిన వినోదం, కుటుంబం అనుభూతిని ప్రేక్షకులు హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నారు.

# సినిమా ఇండస్ట్రీ వదిలి వెళ్లిపోదామనుకున్నా..!



నిత్యా మేనన్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. గతంలో వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న ఈ బ్యూటీ.. ప్రస్తుతం సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తూ వస్తున్నది. ఇటీవల జాతీయ ఉత్తమ నటి అవార్డును సైతం అందుకున్న విషయం తెలిసిందే. నిత్యా మేనన్‌కు భారీగా ఫ్యాన్స్ ఉన్నారు. సినీ ఇండస్ట్రీతో తనకు పేరు ప్రఖ్యాతలతో పాటు ఆస్తులు కూడబెట్టింది. అయితే, తనకు ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉండడం తనకు ఇష్టం లేదని ఓ ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేసింది. నిత్యా మేనన్ రవి మోహన్‌తో కలిసి కాదలిక్క నెరమిల్లై చిత్రంలో నటించింది. ఈ మూవీ ప్రమోషన్‌లో పాల్గొంటు న్నది. ఈ క్రమంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. తనకు సినిమా రంగం అంటే ఏమాత్రం ఇష్టం లేదంటూ బాంబు పేల్చింది. దాంతో అందరూ షాక్ అవుతున్నారు. తనకు మరో రంగం అవకాశం వస్తే ఇప్పటికప్పుడు వెళ్లిపోతానని చెప్పింది. తనకు సెలబ్రిటీలా కాకుండా సాధారణ జీవితాన్ని గడపడం ఇష్టమని చెప్పింది. తనకు ప్రయాణాలు చేయడం అంటే ఎక్కువగా మక్కువని.. అందుకే చిన్నప్పుడు పైలెట్ కావాలని కోరుకునేదాన్ని అని చెప్పింది. తాను చివరకు హీరోయిన్ అయ్యాయని.. ఓ నటిగా స్వేచ్ఛగా జీవించడాన్ని మరిచిపోయిటన్లు వాపోయింది. తనకు పార్కుల్లో నడవడం ఇష్టమని.. ఇప్పుడు అలా చేయలేకపోతున్నానని.. ఒక్కోసారి తనకు ఇదంతా అవసరమా? అనిపిస్తుందని చెప్పింది. జాతీయ అవార్డు రాక ముందు ఎక్కడికైనా వెళ్లిపోదామని భావించానని.. అదే సమయంలో జతీయ ఉత్తమ నటి అవార్డు వచ్చిందని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం నిత్యా మేనన్ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇదిలా ఉండగా నిత్యామేనన్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నది. తమిళంలో వరుస సినిమాలు చేస్తున్నది. చివరగా కొలాంబి మూవీలో నటించిన నిత్యా.. ఇడ్లీ కడై, డియర్ ఎక్సెస్‌తో పాటు వీజేఎస్ ఫిల్మ్‌లో హీరోయిన్‌గా నటిస్తున్నది. నిత్యా తెలుగులో చివరిసారిగా బీమ్లా నాయక్ చిత్రంలో కనిపించింది.

# అలాంటి పనులు నచ్చవు!



అగ్ర కథానాయిక సాయిపల్లవి ప్రతిభాపాటవాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సినిమా ఎంపికలో చాలా సెలెక్టివ్‌గా ఉండే ఆమె తాను పోషించే ప్రతీ పాత్రకు పరిపూర్ణంగా న్యాయం చేస్తుంది. సాయిపల్లవి ఓ సినిమాకు ఒప్పుకుందంటే అందులో మంచి కంటెంట్ ఉంటుందని ప్రేక్షకులు భావిస్తారు. గత ఏడాది 'అమరన్'తో అద్భుత విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఈ భామ ప్రస్తుతం భారీ చిత్రాలతో బిజీగా ఉంది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత ఇష్టాయిష్టాల గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. ప్రతి ఒక్కరికి కొన్ని భయాలుంటాయని, తాను కూడా వాటికి అతీతురాలిని కాదని చెప్పింది. పబ్లిక్ ప్లేస్‌లోకి వెళ్లినప్పుడు అందరూ తననే చూస్తున్నారనే భావన వల్ల కాస్త భయంగానూ, బిడియంగానూ ఉంటుందని తెలిపింది. తనను ఎవరైనా అభినందించినా ఏదో తెలియని టెన్షన్ ఫీలైనట్లు అనిపిస్తుందని సాయిపల్లవి పేర్కొంది. అన్నింటికంటే ముఖ్యంగా తన అనుమతి లేకుండా ఎవరైనా ఫొటోలు తీస్తే అస్సలు నచ్చదని, అడిగి తీసుకుంటే బాగుంటుంది కదా అని సలహా ఇచ్చింది. ఒక్కోసారి ఓవర్‌థింకింగ్ వల్ల ఆలోచనలు ఎక్కడికో వెళ్లిపోతాయని, వాటిని నియంత్రించుకోవడానికి నిత్యం ధ్యానం చేస్తున్నానని సాయిపల్లవి చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈ సొగసరి తెలుగులో తండేల్, కుబేర చిత్రాల్లో నటిస్తున్నది. బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తూ రణబీర్‌కపూర్ సరసన 'రామాయణ' చిత్రంలో నటిస్తున్నది.

# ఏంటి బెదిరిస్తున్నారా..?

## అభిమానులపై అనుపమ అసహనం



సోషల్ మీడియాలో సెలబ్రిటిల మీద నెటిజన్లు చేసే కామెంట్లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. ఇక బయట హీరోయిన్లు కనిపిస్తే కొంత మంది ఆకతాయిలు హద్దులు దాటుతుంటారు. ఇక హీరో హీరోయిన్లు బయటకు వచ్చే ముందే టైట్ సెక్యూరిటీతో వస్తుంటారు. అందుకే ఈ బౌన్సర్ల కల్చర్ కూడా ఎక్కువగా పెరిగింది. అభిమానం పేరుతో కొంత మంది ఆకతాయిలు చేసే చేష్టలు హద్దులు దాటుతుంటాయి. తాజాగా అనుపమ సింపుల్‌గా ఎంట్రీ ఇచ్చే ప్రయత్నం చేసింది. ఇక అనుపమ పరదా మూవీతో త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనుపమ సింపుల్‌గా ఎలాంటి బంధోబస్తు లేకుండా వచ్చేసింది. ఇలా సినిమాలో వాడిన వాహనంతో అనుపమ సినిమాలోని గెటప్‌తోనే ఎంట్రీ ఇచ్చింది. దీంతో అనుపమని అభిమానులు చుట్టు ముట్టేశారు. దీంతో వాహనం ఎక్కువ వేగంగా ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో అనుపమను ఫోటోలు తీసుకోవడం, సెల్ఫీలు తీసుకోవడం, హాయ్ చెప్పండి.. బాయ్ చెప్పండి అంటూ ఇలా అభిమానులు ఇష్టమొచ్చినట్టుగా ప్రవర్తిస్తూ వచ్చారు. దీంతో అనుపమ నవ్వుతూనే వారి మీద అసహనం వ్యక్తం చేసింది. ఏంటి? బెదిరిస్తున్నారా? హాయ్ చెప్పు.. బాయ్ చెప్పు.. అని బెదిరిస్తున్నారా? అంటూ అనుపమ తన కోపాన్ని ఆపుకుంటూనే నవ్వుతూ కౌంటర్లు వేసింది. ప్రస్తుతం అనుపమ వీడియో అయితే నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది. అనుపమకు హిట్లు వచ్చినా, ఫ్లాపు వచ్చినా కూడా గ్రాఫ్ పెరగడం లేదు.. తగ్గడం లేదు. ఎప్పుడూ అదే గ్రాఫ్‌ను మెయింటైన్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. కార్తికేయ 2, 18 పేజీస్ అంటూ మంచి హిట్లు వచ్చాయి. అయినా కూడా అనుపమకు అనుకున్న రేంజ్‌లో మళ్లీ సినిమాలు పడలేదు. ఆమె కూడా చాలా సెలెక్టివ్‌గా స్క్రిప్ట్‌లను ఎంచుకుంటున్నట్టుగా కనిపిస్తోంది. అందుకే ఈ పరదా మూవీని ఏరికోరి మరీ చేసింది. సుబ్బు పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని అనుపమ పరదా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో చెప్పిన మాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## నేను మనీని బ్లాక్‌లో తీసుకోను : వెంకటేష్

2025 సంక్రాంతి కానుకగా వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మొదటి వారం రోజుల్లో రూ.230 కోట్ల వసూళ్లు రాబట్టింది. కేవలం తెలుగులో విడుదల అయ్యి ఈ స్థాయి వసూళ్లు సాధించడం రికార్డ్‌గా చెప్పుకోవచ్చు. తెలుగులో మాత్రమే విడుదల అయ్యి పాన్ ఇండియా సినిమాల రేంజ్‌లో వసూళ్లు సాధిస్తున్న ఈ సినిమాకి సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేశారు. దిల్ రాజు ఐటీ రైట్స్ జరుగుతున్న కారణంగా ఈ మీడియా సమావేశంకు హాజరు కాలేదు. హీరోయిన్స్ ఇద్దరూ మొన్నటి వరకు హైదరాబాద్‌లో ఉండి వెళ్లి పోయారు. దాంతో ఈ సక్సెస్ మీట్‌లో హీరో వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, సంగీత దర్శకుడు భీమ్స్ పాలు పాల్గొన్నారు. సినిమా సక్సెస్ నేపథ్యంలో మీడియాతో తమ అనుభవాలను, సంతోషాన్ని పంచుకున్నారు. ఆ సమయంలో రిపోర్టర్స్ పలు ప్రశ్నలను వీరిని అడిగారు. వెంకటేష్ గారితో ఒక రిపోర్టర్... ఐటీ రైడ్స్ గురించి నిర్మాతలతో మాట్లాడిన సమయంలో హీరోలు కనుక తమ పారితోషికంను మొత్తం వైట్ తీసుకుంటే ఏ నిర్మాత బ్లాక్ మనీ ఇవ్వాల్సిన అవసరం లేదు అంటున్నారు.. దీనిపై మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించారు. అందుకు వెంకటేష్ స్పందిస్తూ.. ఇతర హీరోల విషయం తనకు తెలియదు కానీ, తాను మాత్రం ఫుల్ వైట్. తీసుకునేది కొంచమే, ఎక్కువ తీసుకోను.. అదీ ఆఫీస్ వాళ్లు తీసుకుంటారు అన్నారు. తాను పారితోషికం ఎక్కువ తీసుకోనని, తీసుకునే కొంత మొత్తాన్ని పూర్తిగా వైట్ మనీగా తీసుకుంటానని వెంకటేష్ క్లీయర్‌గా చెప్పుకొచ్చారు. ఈమధ్య కాలంలో యంగ్ స్టార్ హీరోలు వందల కోట్ల పారితోషికాలు అందుకుంటున్న కారణంగా వారు కొంత మొత్తాన్ని బ్లాక్ మనీగా తీసుకుంటారనే టాక్ ఉంది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.